TGTEL/26/A2394

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 02 | సంచిక: 276 | హైదరాబాద్ | శనివారం | 14-03-2026 | పేజీలు: 08

# రాష్ట్రంలో సిలిండర్!

**తీవ్రమవుతున్న వాణిజ్య గ్యాస్ కొరత**
**చర్లపల్లిలోని 3 ప్రభుత్వ గ్యాస్ ప్లాంట్లలో రీ ఫిల్లింగ్ నిలిపివేత**
**వంట గ్యాస్‌కే ప్రాధాన్యత ఇవ్వడంతో రోడ్లపైనే లారీలు**
**ఏజెన్సీల నుంచి స్టాక్ లేదనే సమాధానం**
**ఆందోళనలో స్టార్ హోటళ్లు, బడా రెస్టారెంట్లు..**
**మూతపడుతున్న చిన్న హోటళ్లు**
**పరిశ్రమల్లో సైతం ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం**
**పాల ఉత్పత్తి కేంద్రాలపైనా ప్రభావం చూపించే చాన్స్**
**ప్రైవేటు గ్యాస్ ఏజెన్సీలపై పెరుగుతున్న ఒత్తిడి**
**పౌర సరఫరాల శాఖ పట్టించుకోవడం లేదనే విమర్శలు**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం వల్ల పెట్రో ఉత్పత్తుల సరఫరాకు అంతరాయం కలుగుతుండటం, కేంద్రం ఆంక్షల నేపథ్యంలో.. రాష్ట్రంలో వాణిజ్య ఎల్‌పీజీ (కమర్షియల్ గ్యాస్) సిలిండర్ల కొరత తీవ్రరూపం దాల్చింది. గ్యాస్ ప్లాంట్లలో కమర్షియల్ సిలిండర్లను నింపే ప్రక్రియ ఆగిపోయింది. స్టార్ హోటళ్లు, పెద్ద రెస్టారెంట్లు, క్లబ్బుల నుంచి చిన్న టీ దుకాణాల వరకు గ్యాస్ కోసం ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది.

ఓ పది సిలిండర్లు సర్దండి' అంటూ గ్యాస్ ఏజెన్సీలను వేడుకుంటున్నా స్టాక్ లేదనే సమాధానమే ..మిగతా 3లో

## ఇదేనా రాజ్యాంగాన్ని కాపాడే మీ నైతికత?

**రాహుల్ గాంధీని ప్రశ్నించిన మాజీ మంత్రి హరీశ్ రావు**
**పార్టీ ఫిరాయింపుల విషయంలో రాహుల్ గాంధీ తీరుపై ఆగ్రహం**
**ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడతామని మేనిఫెస్టోలో పెట్టారన్న హరీశ్ రావు**
**రాజ్యాంగ రక్షణ అంటే ఫిరాయింపులను ప్రోత్సహించడమా అని ఎద్దేవా**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడాన్ని సమర్థిస్తారా? లేక చర్యలకు ఆదేశిస్తారా? అని ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ రాశారు. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టాన్ని బలోపేతం చేస్తామని, ప్రజాస్వామ్య ..మిగతా 2లో

## నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**స్పాట్‌లోనే నలుగురు దుర్మరణం**
**గన్నారం సమీపంలో బోల్తాపడ్డ ట్రావెల్స్ బస్సు**
**ఆ సమయంలో బస్సులో 22 మంది ప్రయాణికులు**
**డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతోనే ప్రమాదం**
**క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన పోలీసులు**

**నిజామాబాద్, (ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అర్ధరాత్రి వేళ జరిగిన ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఇందల్వాయి మండలం గన్నారం సమీపంలోని జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకోవడం స్థానికంగా ..మిగతా 2లో

## గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రానిదే బాధ్యత...

**గ్యాస్, పెట్రోల్ సరఫరాను కేంద్రం తక్షణమే మెరుగుపరచాలన్న పొన్నం**
**ఈ కొరతపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్**
**మూసీ ప్రాజెక్టుపై తుషార్ గాంధీకి ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని వ్యాఖ్య**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

ప్రస్తుతం నెలకొన్న గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు.

దేశంలో నెలకొన్న గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రానిదే పూర్తి బాధ్యతని, అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో కేంద్రం తక్షణమే స్పందించి సరఫరాను ..మిగతా 2లో

## మూసీ పునరుజ్జీవనానికి మద్దతిస్తాం

**పేదల ఇళ్లు కూల్చేందుకు అంగీకరించం**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**
**ప్రజా జీవనాన్ని దెబ్బ తీయొద్దని సూచనలు**
**సబర్మతి ప్రాజెక్టు గురించి తెలుసుకోవాలని హితవు**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ నగరంలో ప్రవహించే మూసీ నది పునరుజ్జీవనానికి భారతీయ జనతా పార్టీ ఎప్పటికీ వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో పేదల ఇళ్లు కూల్చడం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో నూ అంగీకరించబోమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ..మిగతా 2లో

## శశికళ కొత్త పార్టీ

**'ఆలిండియా పురుచ్చి తలైవార్ మక్కల్ మున్నేట్ర కళగం' పేరుతో చిన్నమ్మ పార్టీ**
**ఏఐడీఎంకే పార్టీ ఓట్లను చీల్చబోతున్నారా?**
**చిన్నమ్మ వెంట నడిచేవారు ఎవరు?**
**విజయ్ పార్టీ మీద ఎఫెక్ట్ ఉంటుందా?**
**ఎన్నికల వేళ తమిళనాడులో కొత్త చర్చ**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తమిళనాడులో వచ్చే అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ..మిగతా 3లో

## గ్యాస్ కొరత లేదు

**ప్రజలు ఆందోళన చెందొద్దు**
**తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు**
**జనం అవసరానికి మించి సిలిండర్లు నిల్వ చేసుకోవద్దు**
**సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరుస్తాం**
**గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు నిబంధనల ప్రకారం వ్యవహరించాలి**
**బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**
**అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత ఉందంటూ ప్రచారం జరుగుతున్న వదంతులపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. రాష్ట్రంలో ఎల్‌పీజీ గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొందరు కావాలనే అపోహలు సృష్టిస్తున్నారని, సరఫరా వ్యవస్థను దెబ్బతీయాలనే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ కొరతపై ఇటీవల ..మిగతా 3లో

## నెలసరిలో సెలవులు కుదరవు

**తప్పనిసరి చేస్తే మహిళలకే ప్రమాదం**
**వాళ్ల ఉద్యోగాలకే ముప్పు వాటిల్లే చాన్స్**
**సెలవులు తప్పనిసరి చేస్తే మహిళలను ఉద్యోగాల్లోకి తీసుకోరు**
**కంపెనీలకు ప్రైవేటు సంస్థలకు సూచించగలం కానీ ఆదేశించలేము**
**సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

మహిళలకు నెలసరి సమయంలో ప్రత్యేక సెలవులు తప్పనిసరి చేసేలా చట్టం తీసుకురావాలన్న డిమాండ్‌పై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అలాంటి చట్టాన్ని అమలు చేస్తే మహిళల ఉపాధి ..మిగతా 2లో

## గ్యాస్ కొరతపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

**ఎల్పీజీ సిలిండర్ల కొరతపై కేంద్రానికి కేటీఆర్ లేఖ**
**హోటళ్లు, హాస్టళ్లు మూతపడే ప్రమాదమని హెచ్చరిక**
**చిన్న వ్యాపారులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన**
**బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**గ్యాస్ ఆధారిత శ్మశానవాటికలను అత్యవసర సేవలుగా గుర్తించాలని విజ్ఞప్తి**

# ఇదేనా రాజ్యాంగాన్ని కాపాడే మీ నైతికత?

మొదటిపేజీ తరువాయి

వ్యవస్థలను కాపాడతామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి.. రాజ్యాంగాన్ని చేతబట్టి దేశవ్యాప్తంగా నీతిసూత్రాలు చెప్పిన మీరు కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం మరోలా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ రక్షించడం అంటే ఇదేనా? దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ బోధించే రాజ్యాంగ నైతికత ఇదేనా అని ప్రశ్నించారు.

**ఇంతకంటే ఆధారం ఇంకేం కావాలి?:** ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అవకాశవాదం కోసం వాడుకుంటున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ టికెట్‌పై ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం నాగేందర్ అధికారికంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఇచ్చిన BFormతో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారు. ఇది ఊహాగానమో, వదంతో కాదు. ఇది ప్రజా రికార్డుల్లో ఉన్న నిజం. అయినా కూడా దానం పార్టీ మారారు అనడానికి ఎలాంటి ఆధారాలు లేవు తెలంగాణలో మీ పార్టీకి చెందిన శాసనసభ స్పీకర్ చెబుతున్నారు. ఒక పార్టీకి చెందిన ఎమ్మెల్యే మరో పార్టీ BFormపై ఎన్నికల్లో పోటీ చేయడం కూడా ద్రోహానికి ఆధారం కాకపోతే, పదో షెడ్యూల్ ప్రకారం ద్రోహానికి ఆధారం అంటే అర్థం ఏంటో దేశం మొత్తం తెలుసుకోవాల్సిన ప్రశ్నగా మిగిలిపోయిందన్నారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని కాపాడే విధానం? దేశానికి మీరు బోధించే రాజ్యాంగ నైతికత ఇదేనా? అని నిలదీశారు.

**ప్రసంగాలతో రాజ్యాంగాన్ని కాపాడలేరు:** ఒక పార్టీ టికెట్‌పై ఎన్నికైన శాసనసభ్యుడు, మరో పార్టీ జెండా కింద ఎన్నికల్లో పోటీ చేసి కూడా ఎమ్మెల్యేగా కొనసాగితే రాజ్యాంగ ఆత్మ కేవలం రాజకీయ నినాదంగా మారిపోతుందన్నారు. ఢిల్లీలో రాజ్యాంగాన్ని కాపాడుతున్నామని చెప్పి, తెలంగాణలో దాన్ని బలహీనపరచడం ఎలా సమర్థించగలరు? అని నిలదీశారు. అందువల్ల విప్ మార్పిడి చట్టం ప్రకారం దానం నాగేందర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి, స్పీకర్‌కు మీరు సూచిస్తారా? లేకపోతే, కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడటం రాజకీయ ప్రయోజనం ఉన్నప్పుడేనా అని దేశం భావించాలో చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలు, అలాగే దేశ ప్రజలు నిజాయితీగల సమాధానాన్ని ఆశిస్తున్నారని రాజ్యాంగాన్ని కేవలం ప్రసంగాలతో కాపాడలేమన్నారు.

# గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రానిదే బాధ్యత...

మొదటిపేజీ తరువాయి

మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఈ కొరతపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని, వారు తమ బాధ్యతను విస్మరిస్తున్నారని విమర్శించారు.

మూసీ నదిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విజన్ ఉందని, ఈ ప్రాజెక్టుపై ఉన్న అన్ని అనుమానాలను పీపీటీ ద్వారా నివృత్తి చేస్తామని తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాలా న్యాయం చేస్తుందని, వారిని ఇబ్బంది పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ మనవడు తుషార్ గాంధీకి మూసీ ప్రాజెక్టుపై ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని, అందుకే ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు.

బీజేపీకి రాష్ట్రంలో ఒక అజెండా, దేశంలో మరో అజెండా ఉందని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశం అనేది కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని, దీనిపై అనవసర రాద్ధాంతం చేయవద్దని సూచించారు.

# మూసీ పునరుజ్జీవనానికి మద్దతిస్తాం

మొదటిపేజీ తరువాయి

ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌పై ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ ఆయన శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మూసీ అభివృద్ధి అంశాన్ని రాజకీయంగా మలచి బీజేపీపై తప్పుదారి పట్టించే ప్రచారం చేయడం సరికాదని ఆయన అన్నారు. మూసీ నది పునరుద్ధరణకు సంబంధించి ప్రభుత్వం నిర్వహిస్తున్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని రాంచందర్ రావు తెలిపారు. మూసీ నది అభివృద్ధి, పునరుజ్జీవనానికి సంబంధించిన కార్యక్రమాలను తమ పార్టీ ఎప్పటికీ వ్యతిరేకించలేదని స్పష్టం చేశారు. అయితే ఆ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవనాధారాన్ని దెబ్బతీయకుండా ఉండాలనే అంశాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచించారు.

**మూసీ నది శుభ్రతకు మద్దతు**

మూసీ నది హైదరాబాద్ నగరంలో ప్రవహించి చివరకు కృష్ణా నదిలో కలుస్తుందని గుర్తు చేసిన రాంచందర్ రావు, ఆ నది మార్గం అంతా పరిశుభ్రంగా ఉండాలని తమ పార్టీ కోరుకుంటోందన్నారు. ప్రస్తుతం మూసీ నది కాలుష్యంతో తీవ్రంగా ప్రభావితమైందని ఆయన చెప్పారు. నదిలో పరిశుభ్రమైన నీరు ప్రవహించేలా చర్యలు తీసుకోవడం అత్యవసరమని అన్నారు. మూసీ నది శుద్ధి చేసి అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా చేస్తే అది కేవలం నగరానికి మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాలకు కూడా ఉపయోగపడుతుందని చెప్పారు. ఆ నీటిని రైతులు సాగునీటి కోసం వినియోగించుకునే అవకాశం ఉండాలని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ నేతలు పదే పదే బీజేపీపై ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని రాంచందర్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితర నాయకులు బీజేపీ వైఖరిని తప్పుగా చిత్రీకరించడం సరికాదని అన్నారు.

**పేదల ఇళ్లు కూల్చడంపై అభ్యంతరం**

మూసీ నది అభివృద్ధి పేరుతో అక్కడ నివసిస్తున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం సరైన పద్ధతి కాదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా గాంధీ సరోవర్ నిర్మాణం పేరుతో ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని చెప్పారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించబడిన ఇళ్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను నిరాశ్రయులను చేయడం అభివృద్ధి కాదని అన్నారు. ఆ ఇళ్లను కూల్చకుండా కూడా మూసీ నదిని శుద్ధి చేయడం సాధ్యమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేటప్పుడు ప్రజల జీవనాధారాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా ప్రాజెక్టులను అమలు చేయడం సరైన మార్గం కాదని తెలిపారు.

**సబర్మతి ఉదాహరణ**

మూసీ నది అభివృద్ధిని సబర్మతి నది ప్రాజెక్టుతో పోల్చే నాయకులు ముందుగా ఆ ప్రాజెక్ట్ ఎలా అమలయ్యిందో తెలుసుకోవాలని రాంచందర్ రావు సూచించారు. ఒకప్పుడు సబర్మతి నది కూడా మూసీలా కాలుష్యంతో నిండిపోయి దుర్వాసనతో ఉండేదని ఆయన గుర్తుచేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ నదిని పునరుజ్జీవింపజేసే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. నర్మదా నది నుంచి నీటిని మళ్లించి సబర్మతికి చేరేలా చేసి, నదుల అనుసంధానం ద్వారా ఆ ప్రాజెక్టును విజయవంతం చేశారని వివరించారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలకు ముందుగా పునరావాసం కల్పించిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని ఆయన చెప్పారు. సుమారు నాలుగు వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు అందించిన తర్వాతే సబర్మతి నది అభివృద్ధి పనులు ప్రారంభించారని గుర్తు చేశారు. ఇలాంటి విధానాన్ని అనుసరించడం వల్ల ప్రజలకు నష్టం లేకుండా అభివృద్ధి సాధ్యమైందని ఆయన అన్నారు. ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన అభివృద్ధి అని ఆయన వ్యాఖ్యానించారు.

# నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

విషాదాన్ని మిగిల్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాగ్ పూర్‌కు ప్రయాణికులతో బయలుదేరిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో అదుపుతప్పి బోల్తా పడింది. బస్సులో మొత్తం 22 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రయాణికులంతా నిద్రలో ఉండగా ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో వారు ఒక్కసారిగా తీవ్రంగా గాయపడ్డారు. బస్సు వేగంగా ప్రయాణిస్తుండగా డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో రోడ్డుపై నుంచి పక్కకు వెళ్లి బోల్తా పడినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదం సంభవించిన వెంటనే బస్సులో ఉన్న ప్రయాణికులు గాయాలతో కేకలు వేయడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తమయ్యారు.

**నలుగురు అక్కడికక్కడే మృతి**

ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మరికొందరు తీవ్రంగా గాయపడగా, పలువురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో ఉన్న టోల్‌ప్లాజా సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. గాయపడిన వారిని బస్సు నుంచి బయటకు తీసి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంబులెన్సులను పిలిపించి క్షతగాత్రులను చికిత్స కోసం తరలించారు. ఈ ఘటనలో పలువురికి తలకు, చేతులకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయినట్లు వైద్యులు తెలిపారు.

**ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు**

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన బస్సును రోడ్డు నుంచి తొలగించి ట్రాఫిక్‌ను సవ్యంగా పునరుద్ధరించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలను తెలుసుకునేందుకు విచారణ కొనసాగుతోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం బస్సు అతివేగంతో ప్రయాణించడం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రాత్రి సమయంలో రహదారులు ఖాళీగా ఉండటంతో డ్రైవర్లు వేగంగా వాహనాలు నడపడం సాధారణంగా జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వేగ నియంత్రణ లేకపోవడం ప్రమాదానికి కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు.

అయితే డ్రైవర్ అలసట, రహదారి పరిస్థితి, వాహన యాంత్రిక లోపం వంటి ఇతర కారణాల కోణంలో కూడా పోలీసులు విచారణ చేపడుతున్నారు. డ్రైవర్‌ను విచారించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం రాత్రి వేళల్లో జరిగే రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ భాగం డ్రైవర్ అలసట, నిద్ర మత్తు, అతివేగం కారణంగానే జరుగుతున్నాయి. ముఖ్యంగా లాంగ్ డిస్టెన్స్ ట్రావెల్స్ బస్సులు గంటల తరబడి నిరంతర ప్రయాణం చేయడం వల్ల డ్రైవర్లపై ఒత్తిడి పెరుగుతుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో డ్రైవర్లకు తగిన విశ్రాంతి లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణించే బస్సులపై ప్రత్యేకంగా పర్యవేక్షణ అవసరమని సూచిస్తున్నారు.

**ప్రయాణికుల్లో భయాందోళనలు**

ఈ ప్రమాదంతో బస్సులో ప్రయాణిస్తున్న మిగతా ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా బస్సు బోల్తా పడడంతో ఏమి జరుగుతోందో అర్థం కాకపోయిందని కొందరు తెలిపారు. ప్రయాణికుల కేకలు, గాయాలతో పరిస్థితి తీవ్రంగా మారిందని చెప్పారు. కొంతమంది ప్రయాణికులు బస్సు గాజులు పగలగొట్టి బయటకు వచ్చారని సమాచారం. అనంతరం స్థానికులు సహాయం అందించి వారిని బయటకు తీసినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన తర్వాత కొంతసేపు జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. బస్సు రహదారిపై అడ్డంగా పడిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు క్రేన్ సహాయంతో బస్సును తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

**భద్రతపై ప్రశ్నలు**

ఈ ఘటనతో మరోసారి రహదారి భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారులపై వేగ నియంత్రణ, డ్రైవర్‌ల పని గంటలు, వాహనాల సాంకేతిక తనిఖీలు వంటి అంశాల్లో కఠిన నియంత్రణ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. డ్రైవర్లు నిర్దేశిత వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుల వివరాలు, గాయపడిన వారి పరిస్థితిపై మరిన్ని వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనతో బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. అధికారులు గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# గ్యాస్ కొరతపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

- ఎల్పీజీ సిలిండర్ల కొరతపై కేంద్రానికి కేటీఆర్ లేఖ
- హోటళ్లు, హాస్టళ్లు మూతపడే ప్రమాదమని హెచ్చరిక
- చిన్న వ్యాపారులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన
- బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- గ్యాస్ ఆధారిత శ్మశానవాటికలను అత్యవసర సేవలుగా గుర్తించాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

దేశంలో వాణిజ్య, గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడిందని, ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన గురువారం కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి ఒక లేఖ రాశారు.

ఎల్పీజీ సరఫరాలో అంతరాయం కారణంగా హోటళ్లు, తినుబండారాలు, పీజీ హాస్టళ్లు, చిన్న ఆహార వ్యాపారాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని కేటీఆర్ తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. సరఫరాను వెంటనే పునరుద్ధరించకపోతే, వేలాది సంస్థలు మూతపడే ప్రమాదం ఉందని, వాటిపై ఆధారపడిన లక్షలాది మంది కార్మికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.

ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కేటీఆర్ కేంద్రానికి కొన్ని కీలక సూచనలు చేశారు. చిన్న వ్యాపారులకు ప్రాధాన్యతనిచ్చేలా ఎల్పీజీ కేటాయింపుల విధానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. జిల్లాల వారీగా సిలిండర్ల లభ్యతపై పారదర్శక సమాచారం కోసం రియల్‌టైమ్ పబ్లిక్ డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. సంక్షోభ సమయంలో చిన్నవ్యాపారులపై అదనపు భారం పడకుండా వాణిజ్య సిలిండర్ల ధరల పెరుగుదలను తాత్కాలికంగా నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.

గృహ వినియోగ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాలకు మళ్లించి, అధిక ధరలకు విక్రయించే బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఐటీ కారిడార్ ప్రాంతాల్లోని పీజీ హాస్టళ్లను ప్రత్యేక కేటగిరీగా గుర్తించి, అంతరాయం లేని సరఫరాను అందించాలని కోరారు. అలాగే, గ్యాస్ ఆధారిత శ్మశానవాటికలను అత్యవసర సేవలుగా వర్గీకరించి, వాటి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా చూడాలని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. ఇది లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేసే తీవ్రమైన సమస్య అని, వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# నెలసరిలో సెలవులు కుదరవు

మొదటిపేజీ తరువాయి

అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. కంపెనీలు మహిళలను ఉద్యోగాల్లోకి తీసుకోవడంలో వెనుకడుగు వేసే పరిస్థితులు కూడా తలెత్తవచ్చని ధర్మాసనం సూచించింది.

మహిళలకు నెలసరి సమయంలో ప్రత్యేక సెలవులు ఇవ్వడం తప్పనిసరి చేసేలా విధానాలు రూపొందించాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తీసుకునే కొన్ని చర్యలు అనుకోకుండా వారి ఉపాధి అవకాశాలను తగ్గించేలా మారవచ్చని ఆయన హెచ్చరించారు.

విచారణ సందర్భంగా ధర్మాసనం పిటిషనర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ నెలసరి సెలవుల అంశాన్ని జాగ్రత్తగా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ''మహిళలకు సహాయకంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవడం ఒక విషయం అయితే, వాటిని చట్టబద్ధంగా తప్పనిసరి చేయడం మరో విషయం. ఒకవేళ నెలసరి సెలవులను తప్పనిసరి చేస్తూ చట్టం తీసుకువస్తే అది ఉద్యోగ రంగంలో అనుకోని సమస్యలను తెచ్చిపెట్టే ప్రమాదం ఉంది'' అని వ్యాఖ్యానించింది. ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, ''అలాంటి చట్టం అమల్లోకి వస్తే మహిళలు పురుషుల కంటే తక్కువ సామర్థ్యం కలవారన్న భావన కొందరిలో కలగవచ్చు. సంస్థల యాజమాన్యాలు కూడా అలా ఆలోచించే ప్రమాదం ఉంది. ఆ కారణంగా ఉద్యోగాల్లో మహిళలను నియమించుకోవడంలో వెనుకంజ వేయవచ్చు. దాంతో మహిళల ఉపాధి అవకాశాలు తగ్గే పరిస్థితి ఏర్పడొచ్చు'' అని అన్నారు.

అదే సమయంలో రుతుక్రమం వంటి సహజ శారీరక ప్రక్రియపై సమాజంలో అవగాహన పెంపొందించడం అవసరమని కోర్టు స్పష్టం చేసింది. అయితే అవగాహన కల్పించడం ఒకటి అయితే, దానిని చట్టబద్ధంగా సెలవుల రూపంలో తప్పనిసరి చేయడం మరో అంశమని ధర్మాసనం అభిప్రాయపడింది. సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించడమే ముఖ్యమని పేర్కొంది.

విచారణలో పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది M. R. Shamshad వాదనలు వినిపించారు. దేశంలో ఇప్పటికే కొన్ని విద్యాసంస్థలు, ప్రైవేటు కంపెనీలు మహిళలకు నెలసరి సమయంలో ప్రత్యేక సెలవులు మంజూరు చేస్తున్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా 2013లో ప్రభుత్వం ఆధ్వర్యంలోని కొన్ని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థినులకు నెలసరి సెలవులు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

కొన్ని ప్రైవేటు సంస్థలు కూడా మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛందంగా నెలసరి సెలవులను అమలు చేస్తున్నాయని, ఆ విధానాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య సమస్యలను గుర్తించి వారికి ఉపశమనం కల్పించడమే ఈ విధానాల ఉద్దేశమని తెలిపారు.

ఈ వాదనలపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి, అవి పూర్తిగా స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయాలేనని చెప్పారు. ఒక సంస్థ స్వచ్ఛందంగా ఇలాంటి సదుపాయాన్ని కల్పించడం మరియు దానిని చట్టబద్ధంగా అందరికీ తప్పనిసరి చేయడం రెండూ వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. చట్టం ద్వారా బలవంతం చేస్తే పరిస్థితులు మారవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

''ప్రైవేటు సంస్థలు లేదా విద్యాసంస్థలు తమ నిర్ణయాల ప్రకారం కొన్ని సదుపాయాలు కల్పించవచ్చు. కానీ ప్రభుత్వం చట్టం ద్వారా ప్రతి సంస్థకు అదే విధానాన్ని తప్పనిసరి చేస్తే అది వేరే సమస్యలకు దారితీయవచ్చు. సంస్థల యాజమాన్యాలు ఉద్యోగ నియామకాల విషయంలో కొత్త లెక్కలు వేయడం ప్రారంభించవచ్చు'' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

ఈ సందర్భంగా గతంలో కూడా ఇదే అంశంపై సుప్రీంకోర్టు అభిప్రాయాలు వ్యక్తం చేసిన విషయాన్ని కోర్టు ప్రస్తావించింది. మహిళలకు నెలసరి సెలవులు ఇవ్వడం వల్ల కొంతమేర వారికి ఉపశమనం లభించవచ్చు. అలాగే ఉద్యోగాల్లో చేరేందుకు మరింతమంది మహిళలు ముందుకు రావడానికి కూడా ఇది ప్రోత్సాహం కలిగించవచ్చని కొందరు భావిస్తున్నారని తెలిపింది.

అయితే మరోవైపు దీనిని తప్పనిసరి చేయడం వల్ల కొన్ని సంస్థలు మహిళలను ఉద్యోగాల్లోకి తీసుకోవడంలో సంకోచించవచ్చని కూడా కోర్టు అభిప్రాయపడింది. ఉద్యోగ అవకాశాల పరంగా మహిళలు వెనుకబడే పరిస్థితి తలెత్తకూడదనే దృష్టితో ఈ అంశాన్ని సమతుల్యంగా చూడాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది.

''మహిళల సంక్షేమం కోసం తీసుకునే కొన్ని చర్యలు అనుకోకుండా వారి భవిష్యత్తుకు అడ్డంకిగా మారే ప్రమాదం ఉంటుంది. అందువల్ల ఇలాంటి అంశాలపై చట్టపరమైన నిర్ణయాలు తీసుకునే ముందు అన్ని కోణాలను పరిశీలించడం అవసరం'' అని కోర్టు అభిప్రాయపడింది.

మహిళల ఆరోగ్యం, గౌరవం, ఉపాధి అవకాశాలు అన్నీ సమానంగా పరిరక్షించబడే విధంగా విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం సూచించింది. మహిళలపై వివక్ష పెరగకుండా చూసే బాధ్యత సమాజం మొత్తం మీద ఉందని కూడా కోర్టు స్పష్టం చేసింది.

నెలసరి సెలవుల అంశంపై దేశవ్యాప్తంగా గత కొన్ని సంవత్సరాలుగా చర్చ జరుగుతోంది. కొన్ని రాష్ట్రాలు, సంస్థలు స్వచ్ఛందంగా ఇలాంటి విధానాలను అమలు చేస్తున్నప్పటికీ, దేశవ్యాప్తంగా ఒకే విధమైన చట్టాన్ని తీసుకురావాలా అనే అంశంపై ఇంకా స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు చేసిన తాజా వ్యాఖ్యలు మహిళల ఉపాధి, సంక్షేమ విధానాలపై కొనసాగుతున్న చర్చకు కొత్త కోణాన్ని తెచ్చాయి. మహిళల ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండేలా సమగ్రంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి.

# గ్యాస్ కొరత లేదు

మొదటిపేజీ తరువాయి

ప్రజల్లో ఏర్పడిన గందరగోళాన్ని దృష్టిలో పెట్టుకొని మంత్రి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్యాస్ నిల్వలు, సరఫరా పరిస్థితి, డిమాండ్-సప్లై వ్యవస్థపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు.

**రాష్ట్రంలో సరిపడా నిల్వలు**

సమీక్ష సమావేశంలో అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్న మంత్రి రాష్ట్రంలో గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నాయని వెల్లడించారు. గృహ వినియోగదారులు, హోటళ్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ హాస్టళ్లు, పరిశ్రమలకు అవసరమైన మేరకు సరఫరా కొనసాగుతోందని చెప్పారు. సరఫరా వ్యవస్థలో ఎలాంటి అంతరాయం లేదని ఆయిల్ కంపెనీల ప్రతినిధులు కూడా సమావేశంలో వివరించినట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో గ్యాస్ కొరత ఉందన్న ప్రచారం సోషల్ మీడియా ద్వారా వేగంగా వ్యాపించడంతో ప్రజల్లో అనవసర ఆందోళన ఏర్పడిందని మంత్రి అన్నారు. ఇలాంటి వదంతులను నమ్మవద్దని, అవసరానికి మించి సిలిండర్లు నిల్వ చేసుకోవద్దని ప్రజలకు సూచించారు.

**వదంతులపై అప్రమత్తత**

గ్యాస్ కొరత ఉందన్న వార్తలు ప్రచారం కావడంతో కొన్ని చోట్ల వినియోగదారులు ముందస్తుగా సిలిండర్లు బుక్ చేసుకోవడం ప్రారంభించినట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. దీని వల్ల కొంతకాలం సరఫరా వ్యవస్థపై ఒత్తిడి పడే అవకాశం ఉందని చెప్పారు. అందుకే ప్రజల్లో అవగాహన కల్పించడం అవసరమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు స్థానిక స్థాయిలో పరిస్థితిని పరిశీలిస్తూ ప్రజలకు సరైన సమాచారం అందించాలని మంత్రి ఆదేశించారు. సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల్లో తప్పుడు ప్రచారం జరిగితే వెంటనే ఖండించాలని సూచించారు.

**బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు**

గ్యాస్ కొరత ఉందన్న అపోహలను ఉపయోగించుకొని కొందరు సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించే అవకాశం ఉందని మంత్రి హెచ్చరించారు. గ్యాస్ నిల్వలు దాచిపెట్టడం, కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, పోలీసు కమిషనర్లు సమన్వయంతో పని చేసి అక్రమాలను అరికట్టాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

గ్యాస్ సరఫరా విషయంలో గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, ప్రభుత్వ హాస్టళ్లు, వసతి గృహాలు వంటి కీలక రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. ఎక్కడైనా సరఫరా లోపం ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయిల్ కంపెనీలతో సమన్వయం కొనసాగించాలని కూడా సూచించారు.

ఇటీవల అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన సరఫరాపై కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా మధ్యప్రాచ్య ప్రాంతాల్లో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ మార్కెట్లపై ప్రభావం పడే అవకాశాలపై చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో దేశంలో కూడా గ్యాస్ సరఫరాపై ప్రజల్లో కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అయితే కేంద్ర ప్రభుత్వం మరియు ఆయిల్ మార్కెటింగ్ సంస్థలు దేశవ్యాప్తంగా సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. నిల్వలు తగినంతగా ఉన్నాయని, సాధారణ సరఫరా కొనసాగుతోందని తెలిపారు. దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థ ఒక సమగ్ర వ్యవస్థగా పనిచేస్తుంది. ఆయిల్ కంపెనీలు దిగుమతులు, రిఫైనరీలు, నిల్వ కేంద్రాలు, బాట్లింగ్ ప్లాంట్ల ద్వారా సిలిండర్లను తయారు చేసి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా వినియోగదారులకు అందిస్తాయి. ఈ వ్యవస్థలో ఒక దశలో సమస్య వచ్చినా వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరఫరా కొనసాగించే విధానం ఉంటుంది.

తెలంగాణలో కూడా పలు బాట్లింగ్ ప్లాంట్లు, నిల్వ కేంద్రాల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతోంది. జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు వినియోగదారులకు సిలిండర్లు అందిస్తున్నారు. అందువల్ల ఒక్కసారిగా రాష్ట్రవ్యాప్తంగా కొరత ఏర్పడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

**ప్రజలకు సూచనలు**

గ్యాస్ కొరతపై వస్తున్న వదంతులను నమ్మకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి సిలిండర్లు నిల్వ చేసుకోవడం వల్ల ఇతరులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని చెప్పారు. సాధారణ వినియోగ విధానాన్ని కొనసాగిస్తే సరఫరా వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందని తెలిపారు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు కూడా నిబంధనల ప్రకారం సరఫరా నిర్వహించాలని, ఎక్కడైనా ఫిర్యాదులు వచ్చినట్లయితే వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

**సమీక్షల కొనసాగింపు**

గ్యాస్ సరఫరా పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందని మంత్రి తెలిపారు. అవసరమైతే మరిన్ని సమీక్షా సమావేశాలు నిర్వహించి జిల్లాల వారీగా పరిస్థితిని పరిశీలిస్తామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మొత్తంగా రాష్ట్రంలో గ్యాస్ కొరతపై వస్తున్న వార్తలు వాస్తవానికి విరుద్ధమని ప్రభుత్వం స్పష్టం చేసింది. సరఫరా వ్యవస్థ సాధారణంగానే కొనసాగుతోందని, ప్రజలు అపోహలకు లోనుకాకుండా నమ్మకంతో ఉండాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు.

# రాష్ట్రంలో సిలిం'డర్'!

మొదటిపేజీ తరువాయి

వినిపిస్తోంది. ఎంత ధర చెల్లించడానికి సిద్ధంగా ఉన్నా ఫలితం ఉండటం లేదు. దీంతో చిన్న హోటళ్లు మూతపడుతున్నాయి. స్టార్ హోటళ్ల యాజమాన్యాల్లో కూడా పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది. హోటళ్లతో పాటు పారిశ్రామిక ఉత్పత్తులపై కూడా గ్యాస్ కొరత తీవ్ర ప్రభావం చూపిస్తోంది.

రాష్ట్రంలో వినియోగమయ్యే ఎల్‌పీజీ గ్యాస్‌లో గృహ వినియోగం, హోటళ్లు, బేకరీలు, స్వీట్ దుకాణాలలో వినియోగించే గ్యాస్‌తో పోలిస్తే పరిశ్రమలకు వినియోగించే గ్యాసే ఎక్కువ. వీటితో పాటు పాలు, వాటి అనుబంధ ఉత్పత్తులు సరఫరా చేసే డెయిరీల్లో కూడా ఎల్‌పీజీ గ్యాస్ మంటలు రేపుతోంది. ఈ కారణంగా పాల సేకరణ నిలిచిపోతే గ్రామీణ పాడి పరిశ్రమ తీవ్ర సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గృహ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చూస్తామనే ప్రకటనలు తప్ప ఇతర వర్గాల గురించి పౌరసరఫరాల శాఖ పట్టించుకోవడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి.

హైదరాబాద్ నగర శివారులోని చర్లపల్లి ప్రాంతంలో భారత్, హెచ్‌పీ, ఇండియన్ ఆయిల్ కంపెనీలకు సంబంధించిన మూడు ప్రధాన ఎల్‌పీజీ ఫిల్లింగ్ ప్లాంట్లు ఉన్నాయి. రాష్ట్రంలో ఖాళీ అయిన గ్యాస్ సిలిండర్లన్నింటిలో ఎల్‌పీజీని ఇక్కడి నుంచే రీ ఫిల్లింగ్ చేస్తారు. అయితే కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయిల్ కంపెనీలు ఇచ్చిన సూచనలతో చర్లపల్లిలో వాణిజ్య సిలిండర్లను ఫిల్ చేసే ప్రక్రియ దాదాపుగా నిలిచిపోయింది. ఇప్పటికే ఉన్న స్టాక్‌ను కొద్దికొద్దిగా సర్దుతున్నారు.

రోజుకు 2 వేల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్లు తీసుకునే ఏజెంట్‌కు 100 నుంచి 200 సిలిండర్లు ఇవ్వడం గగనంగా మారిందని అంబర్‌పేటకు చెందిన ఓ ఏజెన్సీ నిర్వాహకుడు తెలిపారు. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుండటంతో కమర్షియల్ సిలిండర్ల ఫిల్లింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్లు చెపుతున్నారు. దీంతో వందలాది గ్యాస్ లారీలు ప్లాంట్ల వెలుపల కిలోమీటర్ల మేర బారులు తీరాయి. సిలిండర్లతో వచ్చిన ట్రక్కులు రోజుల తరబడి నిలిచిపోవడంతో డ్రైవర్లు, క్లీనర్లు రోడ్లపైనే నిరీక్షించాల్సి వస్తోంది.

**పరిశ్రమల్లో ఉత్పత్తి ఆగే పరిస్థితి**

చిన్న, మధ్య తరహా పరిశ్రమలు రోజుకు వేల టన్నుల ఎల్‌పీజీ వినియోగిస్తుంటాయి. నాచారం, ఉప్పల్, ఐడీఏ బొల్లారం, బాలానగర్, సనత్‌నగర్, కాటేదాన్, పటాన్‌చెరులలోని దాదాపు అన్ని పరిశ్రమలల్లో ఎల్‌పీజీ గ్యాస్ వినియోగం పెద్ద ఎత్తున ఉంటుంది. 19 కిలోల ఎల్‌పీజీ నుంచి 33, 47, 425, 450 కిలోల ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లను పారిశ్రామిక అవసరాల కోసం వినియోగిస్తుంటారు. భారీ పరిశ్రమలకు టన్నుల ఎల్‌పీజీతో కూడిన ట్యాంకర్ (బుల్లెట్)లను వినియోగిస్తారు.

నగరంలోని బిస్కట్ కంపెనీలు, చాక్‌లెట్, పప్పు పాకెట్లు, మిఠాయిలు, తినుబండారాలు తయారు చేసే పరిశ్రమలు కూడా భారీగా గ్యాస్‌ను వినియోగిస్తున్నట్లు ఓ ప్రైవేట్ ఏజెన్సీ నిర్వాహకుడు తెలిపారు. మొత్తం ఎల్‌పీజీ వినియోగంలో పరిశ్రమలు దాదాపు 40 శాతం వాటా కలిగి ఉన్నట్లు ఓ అంచనా. కాగా దీనిపై ఆంక్షలు ఉన్న నేపథ్యంలో నగరంలో సేవారంగం, ఉత్పత్తి, ఆహార రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. కొన్ని పరిశ్రమలు ప్రైవేట్ గ్యాస్ కంపెనీలపై ఆధారపడుతున్నా అక్కడ కూడా సరఫరా పరిమితంగా ఉండటంతో పరిస్థితి క్లిష్టంగా మారుతోంది.

**పాడి పరిశ్రమపై ప్రభావం!**

హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న పరిశ్రమలతో పాటు రాష్ట్రంలోని ప్రధానమైన పాల ఉత్పత్తి కేంద్రాలు, దానా తయారీ కేంద్రాలు చిక్కుల్లో పడే పరిస్థితి ఏర్పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. సహకార రంగంలో ఉన్న విజయ డెయిరీ, కరీంనగర్ డెయిరీ, ముల్కనూరు డెయిరీ, మదర్ డెయిరీ తదితరాలతో పాటు ప్రైవేటు రంగంలో కొన్ని పదుల సంఖ్యలో డెయిరీలు రాష్ట్రంలో కొనసాగుతున్నాయి.

గ్రామాల నుంచి పాలు సేకరించి, వాటిని శుద్ధి చేసి లక్షల లీటర్ల పాలను ప్రతిరోజు రాష్ట్ర వ్యాప్తంగా విక్రయిస్తున్నారు. పాల ప్రాసెసింగ్‌లో భాగంగా వేడి చేసేందుకు, పెరుగు, నెయ్యి, ఇతర పాల ఉత్పత్తుల తయారీకి ప్రతిరోజు గ్యాస్ సిలిండర్లు పెద్ద ఎత్తున అవసరం అవుతాయి. కాగా గ్యాస్ అందుబాటులో లేకపోతే డెయిరీల్లో కూడా ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు.

**ప్రైవేట్ గ్యాస్ కంపెనీలకు బారులు**

ప్రభుత్వ రంగ సంస్థల నుంచి సరఫరా తగ్గిపోవడంతో హోటల్ యజమానులు, పరిశ్రమల

నిర్వాహకులు ప్రైవేట్ ఎల్‌పీజీ కంపెనీలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రైవేటు రంగంలోని గో గ్యాస్, టోటల్, అజియాస్, సూపర్, స్ఫూర్తి, భాగ్యనగర్ గ్యాస్ వంటి ప్రైవేటు కంపెనీలపై ఒత్తిడి పెరుగుతోంది. ఆయా గ్యాస్ ఏజెన్సీలు ఇప్పటికే ఎల్‌పీజీ గ్యాస్ ధరను కిలో రూ.140కి పెంచాయి. 7వ తేదీకి ముందు ఇది రూ.104గా ఉంది. ఇక 21 కిలోల ప్రైవేటు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ రూ.3 వేలు పలుకుతోంది. దీన్ని బ్లాక్‌లో రూ.5 వేలకు కూడా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ రంగంలోని మూడు కంపెనీల ఏజెన్సీలు కూడా బ్లాక్‌లో సిలిండర్లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా దేవాలయాల్లో జరిగే అన్నదాన కార్యక్రమాలు, తీర్థ ప్రసాదాల తయారీపై కూడా గ్యాస్ కొరత ప్రభావం పడింది. హాస్పిటళ్లలో, జీహెచ్‌ఎంసీ పరిధిలో రూ.5కే భోజనం అందించే హరేకృష్ణ ఫౌండేషన్‌కు ప్రతిరోజు దాదాపు 100 సిలిండర్లు అవసరం. సిలిండర్ల సరఫరా లేకపోతే ఆ సంస్థకు కూడా ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది.

# శశికళ కొత్త పార్టీ

మాజీ ముఖ్యమంత్రి జయలలిత సన్నిహితురాలు శశికళ తాజా నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. గత కొంతకాలంగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న శశికళ ఇప్పుడు సొంత రాజకీయ పార్టీని ప్రకటించి తిరిగి ఎన్నికల రంగంలోకి రావడం గమనార్హం.

'ఆలిండియా పురుచ్చి తలైవార్ మక్కల్ మున్నేట్ర కళగం' పేరుతో ఆమె కొత్త పార్టీని స్థాపించినట్లు ప్రకటించారు. తమిళ రాజకీయాల్లో ప్రభావం చూపిన ప్రముఖ నాయకుడు M. G. Ramachandran అభిమానులు ఆయనను 'పురుచ్చి తలైవార్'గా సంభోదిస్తారు. ఆ భావోద్వేగాన్ని గుర్తుచేసేలా పార్టీ పేరులో అదే పదాన్ని ఉపయోగించడం ద్వారా ఎంజీఆర్ అభిమానులు, పాత ఏఐఏడీఎంకే క్యాడర్‌ను ఆకర్షించాలన్న వ్యూహం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**పార్టీ గుర్తు, సంకేతాలు**

తన పార్టీకి 'కొబ్బరి చెట్టు'ను గుర్తుగా శశికళ ప్రకటించారు. పార్టీ ప్రకటన సందర్భంగా ఎంజీఆర్, జయలలిత విగ్రహాలకు నివాళులర్పించి తమ రాజకీయ ప్రస్థానం వారి ఆశయాల దిశగా కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై పోరాడుతూ రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు.

జయలలిత మరణం తర్వాత తమిళనాడులో రాజకీయ పరిస్థితులు వేగంగా మారాయి. అప్పట్లో ఏఐఏడీఎంకేలో నాయకత్వ పోరు తీవ్ర స్థాయికి చేరుకుంది. ఆ పరిణామాల మధ్య శశికళ రాజకీయంగా పక్కకు తప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తరువాత జైలు శిక్ష కారణంగా ఆమె రాజకీయ కార్యకలాపాలకు విరామం వచ్చింది. ఇప్పుడు మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ద్వారా ఆమె కొత్త ప్రయోగం ప్రారంభించినట్టయింది.

**ఏఐఏడీఎంకే ఓటు బ్యాంకుపై ప్రభావం?**

తమిళ రాజకీయాల్లో ప్రధానంగా రెండు పెద్ద శక్తులు — Dravida Munnetra Kazhagam (డీఎంకే), All India Anna Dravida Munnetra Kazhagam (ఏఐఏడీఎంకే). ఈ రెండు పార్టీల మధ్యే ప్రధాన పోరు కొనసాగుతూ వస్తోంది. అయితే శశికళ కొత్త పార్టీ ప్రవేశం వల్ల ముఖ్యంగా ఏఐఏడీఎంకే ఓటు బ్యాంకుపై ప్రభావం పడే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ఎంజీఆర్, జయలలిత కాలంలో ఏఐఏడీఎంకేకు ఏర్పడిన బలమైన క్యాడర్ వ్యవస్థ ఇప్పటికీ రాష్ట్రంలో విస్తరించి ఉంది. ఆ క్యాడర్‌లో ఒక వర్గం ఇప్పటికీ శశికళకు అనుకూలంగా ఉందనే అభిప్రాయం ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఆమె కొత్త పార్టీ ఏర్పాటుతో ఆ వర్గం కొంతవరకు ఆమె వైపు వెళ్లే అవకాశాన్ని విశ్లేషకులు ప్రస్తావిస్తున్నారు.

అలా జరిగితే ఏఐఏడీఎంకేకు సంప్రదాయంగా లభించే ఓట్లలో కొంత చీలిక వచ్చే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

**ఓట్ల చీలిక – ఎవరికి లాభం?**

తమిళనాడు రాజకీయాల్లో ఓట్ల చీలిక చాలా కీలక పాత్ర పోషిస్తుంది. శశికళ పార్టీ ఎన్నికల్లో గణనీయంగా పోటీ చేస్తే ప్రధానంగా ఏఐఏడీఎంకే ఓటు బ్యాంకు ప్రభావితమయ్యే అవకాశమే ఎక్కువగా కనిపిస్తోంది. ఎందుకంటే శశికళ రాజకీయంగా ఎదిగింది కూడా అదే పార్టీ వేదికపైనే.

ఒకవేళ ఏఐఏడీఎంకే ఓట్లు విభజనకు గురైతే దాని ప్రత్యక్ష లాభం అధికార పార్టీ అయిన డీఎంకేకు దక్కే అవకాశముందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే ప్రత్యర్థి ఓట్లు విడిపోయినప్పుడు అధికార పార్టీకి గెలుపు సులభం కావచ్చు.

అయితే మరోవైపు, శశికళ పార్టీ పూర్తిగా ప్రభావం చూపకపోతే అది పెద్ద మార్పు తీసుకురాకపోవచ్చని కూడా కొందరు అభిప్రాయపడుతున్నారు. ఆమె పార్టీ బలం పూర్తిగా స్థానిక స్థాయిలో క్యాడర్‌ను ఎంతవరకు సమీకరించగలదనే దానిపై ఆధారపడి ఉంటుంది.

**విజయ్ పార్టీపై ప్రభావం?**

ఇటీవల సినీ నటుడు Vijay స్థాపించిన Tamilaga Vettri Kazhagam కూడా తమిళనాడు రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. యువతలో మంచి అభిమానాన్ని కలిగిన విజయ్ రాజకీయ ప్రవేశం ఇప్పటికే రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అంశంగా మారింది. ఈ నేపథ్యంలో శశికళ పార్టీ ఆవిర్భావం విజయ్ పార్టీపై ఎంతవరకు ప్రభావం చూపుతుందన్న అంశంపై కూడా చర్చ జరుగుతోంది. రాజకీయంగా చూస్తే విజయ్ పార్టీ ప్రధానంగా యువత, సినీ అభిమానుల ఓట్లను లక్ష్యంగా పెట్టుకున్నదని భావిస్తున్నారు. అయితే శశికళ పార్టీ మాత్రం సంప్రదాయంగా ఏఐఏడీఎంకేకు మద్దతు ఇచ్చే ఓటర్లను ఆకర్షించడానికి ప్రయత్నించే అవకాశం ఉంది.

అందువల్ల ప్రత్యక్షంగా విజయ్ పార్టీ ఓటు బ్యాంకుపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే కొన్ని నియోజకవర్గాల్లో మూడు లేదా నాలుగు పార్టీలు పోటీ చేస్తే ఓట్ల విభజన కారణంగా అనూహ్య ఫలితాలు రావచ్చని కూడా చెబుతున్నారు.

**రాజకీయ సమీకరణాలు మారుతాయా?**

శశికళ పార్టీ ఏర్పాటుతో తమిళనాడులో ఎన్నికల సమీకరణాలు కొంతవరకు మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా ఏఐఏడీఎంకేకు చెందిన పాత నాయకులు, కార్యకర్తలు ఎంతమేర ఆమెకు మద్దతు ఇస్తారన్నది కీలక అంశంగా మారింది. ఒకవేళ శశికళకు బలమైన నాయకులు, క్యాడర్ మద్దతు లభిస్తే ఆమె పార్టీ కొన్ని నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశం ఉంది. అదే సమయంలో అది ఏఐఏడీఎంకే ఓట్లను తగ్గించే పరిస్థితి తలెత్తితే రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలు కనిపించవచ్చు.

**ఎన్నికల బరిలో కొత్త పోటీ**

తమిళనాడు రాజకీయాలు సంప్రదాయంగా బలమైన నాయకత్వం, కేడర్ ఆధారంగా నడుస్తాయి. ఈ నేపథ్యంలో శశికళ తిరిగి రాజకీయాల్లోకి రావడం ఒక ఆసక్తికర పరిణామంగా మారింది. ఆమె పార్టీ ఎంతమేర ప్రజల్లో స్పందన పొందుతుందన్నది రాబోయే నెలల్లో స్పష్టమయ్యే అవకాశం ఉంది.

మొత్తంగా చూస్తే శశికళ పార్టీ ఆవిర్భావం తమిళనాడు రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. ఇది ప్రధానంగా ఏఐఏడీఎంకే ఓటు బ్యాంకుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో ఓట్ల చీలిక జరిగితే అధికార పార్టీకి లాభం కలగవచ్చన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కొత్త రాజకీయ ప్రయోగం ఎంతవరకు ఫలితం ఇస్తుందన్నది రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర అంశంగా మారింది. ఎన్నికల ప్రచారం ప్రారంభమయ్యే సమయానికి పార్టీల మధ్య కూటములు, వ్యూహాలు ఎలా మారతాయన్నది కూడా కీలకంగా మారే అవకాశం ఉంది.

# ఎస్‌సి నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు

- **సబ్సిడీతో వాహనాలు, సౌర పరికరాలు**

**మేడ్చల్–మల్కాజ్‌గిరి,మార్చి 13(ప్రజాక్షేత్రం):**

షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి సాధించేందుకు ఎస్‌సి యాక్షన్ ప్లాన్ 2025-26 కింద పలు పథకాలకు దరఖాస్తులు ఆహ్వానించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ పథకాలు అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పథకం కింద లక్ష రూపాయల వరకు విలువ గల విద్యుత్ ద్విచక్ర వాహనాలు 90 శాతం సబ్సిడీతో, మూడు లక్షల రూపాయల విలువ గల విద్యుత్ త్రిచక్ర ఆటోలు (ప్రయాణికులు, సరుకు రవాణా) 70 శాతం సబ్సిడీతో అందజేయనున్నారు. అలాగే మూడు లక్షల నుంచి ఏడు లక్షల రూపాయల వరకు విలువ గల సౌర పంపుసెట్, పనిముట్లు, వ్యవసాయ అనుబంధ యూనిట్లకు ఐదు లక్షల వరకు 60 శాతం సబ్సిడీతో రుణాలు అందించనున్నారు. ఉపాధి పథకాల కోసం 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు, భూసంబంధ వ్యవసాయ సౌర పరికరాల పథకాల కోసం 21 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామీణ ప్రాంత అభ్యర్థుల వార్షిక ఆదాయం లక్షన్నర రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు మించకూడదు. అభ్యర్థులు మీ సేవ ద్వారా పొందిన కుల ధృవపత్రం, ఆదాయ ధృవపత్రం (ఒక సంవత్సరం లోపు), ఆధార్, ఆహార భద్రత కార్డు సమర్పించాలి. వాహన పథకాలకు దరఖాస్తు చేసే వారికి డ్రైవింగ్ లైసెన్స్ అవసరం. అర్హులైన వారు మార్చి 17 నుంచి 24 వరకు టీజీ ఓబీఎంఎంఎస్(https://tgobmmsnew.cgg.gov.in)ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలని అధికారులు తెలిపారు.

# 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయప్రదం చేయాలి

**చీరాల మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

ఈ నెల 14 తేది చీరాలలో జరగనున్న జనసేన 13 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని శ్రీశైలం దేవస్థానం బోర్డు డైరెక్టర్, నియోజకవర్గ పరిశీలకుడు ఆల అనీల్ కుమార్ పిలుపునిచ్చారు. చీరాల సప్తగిరి లాడ్జిలో నిర్వహించిన జనసేన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశచరిత్రలోని 100% స్ట్రైక్ రేట్ ను సాధించిన ఏకైక పార్టీ జనసేన అని గుర్తుచేశారు. ఎంతమంది అవహేళన చేసిన 12 ఏళ్లగా కార్యకర్తలే బలంగా పార్టీని నడిపిన గొప్ప వ్యక్తి మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం బలంగా పోరాటం చేసి.. నేడు రాష్ట్రంలో బలమైన పార్టిగా జనసేన మారిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్మించిన జనసేన అంటే రాబోయే రోజుల్లో కీలకమైన పార్టిగా మారబోతుందన్నారు శనివారం చీరాలలోని దేశాయిపేట, కొత్తపేట, గడియారస్తంభం, తోటవారిపాలెం, పందిళ్లపల్లి ప్రాంతాల్లో జరిగే ఈ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చెయాలనీ కోరారు.కార్యక్రమంలో గూడూరి శివరాంప్రసాద్,ఏఏంసి డైరెక్టర్ పద్మిని,మామిడాల శ్రీనివాసరావు,వినయ్,సాయి, లక్కాకుల లక్ష్మి,రామకృష్ణ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు

# హ్యాపీ చిల్డ్రన్స్ హాస్పిటల్–చింతల్ మార్కెట్ వరకు మున్సిపల్ యాక్షన్

- ఆక్రమణలపై జీడిమెట్ల సర్కిల్-55 అధికారుల స్పెషల్ డ్రైవ్
- ట్రాఫిక్‌కు అడ్డుగా మారిన ఆక్రమణల తొలగింపు

**కుత్బుల్లాపూర్,మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

జీడిమెట్ల సర్కిల్-55 పరిధిలోని సర్సాపూర్ మెయిన్ రోడ్డుపై ఉన్న రోడ్డు ఆక్రమణలను మున్సిపల్ అధికారులు శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తొలగించారు. హ్యాపీ చిల్డ్రన్స్ హాస్పిటల్ నుంచి చింతల్ కూరగాయల మార్కెట్ వరకు రహదారి పక్కన అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలు, షెడ్లు మరియు ఇతర ఆక్రమణలను డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్ ఆధ్వర్యంలో ఈ డ్రైవ్‌ను నిర్వహించారు. రోడ్డుపై పెరుగుతున్న ఆక్రమణల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. రహదారులపై అక్రమంగా ఆక్రమణలు చేస్తే భవిష్యత్తులో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాశిఫ్ హుస్సేన్, డిప్యూటీ ఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) జి. సాయి లిఖిత సేన్, ఏఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) తదితర మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటిసి బంధన్: మహిళలకు ఆర్థిక తోడ్పాటు

**బూర్గంపాడు మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

ఐటిసి బంధన్ సంస్థ భద్రాచలం మండలం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మహిళా ఆధారిత కుటుంబాలకు సరుకులు పంపిణీ చేసింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు,ఐకేపీ ఏపీఎం త్రిగున,ఎమ్మార్వో ధనియాలా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ,ఐటిసి బంధన్ ద్వారా లబ్ధిదారైన నిరుపేద, ఒంటరి మహిళలు వ్యాపారంలో అభివృద్ధి పొందగలరని,వారి కుటుంబానికి జీవన ఉపాధి అందించడానికి సంస్థ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సహకరిస్తుందని తెలిపారు. మహిళలకు వారి ఇష్టానుసారం వ్యాపారం ఎంచుకునే అవకాశం,ఆ వ్యాపారం పెంచే విధానాలపై శిక్షణ, లాభాన్ని భద్రపరిచే పోస్టల్ ఖాతాలు,ఇన్సూరెన్స్ సౌకర్యాలు అందిస్తున్నారని అన్నారు.ఐకేపీ ఏపీఎం త్రిగున మాట్లాడుతూ, ఫ్యాన్సీ,కిరాణా,హోటల్,బట్టల వ్యాపారం,కూరగాయలు,పండ్ల బండ్లు,కుట్టు మిషన్ వంటి వ్యాపార సరుకులు పంపిణీ చేయడం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు మద్దతు ఇచ్చినట్టు పేర్కొన్నారు.2015 నుంచి భద్రాచలం మండలం చుట్టూ సుమారు 3,000 మంది ఒంటరి, వితంతు మహిళలకు ఈ కార్యక్రమం ధైర్యం,ఆర్థిక సహాయం అందిస్తోంది.ప్రతి లబ్ధిదారికి రూ.13,000 రుణ సౌకర్యం కూడా కల్పించబడింది. ఈ కార్యక్రమంలో ఐటిసి పి ఎస్ పి డి చెంగల రావు,ఎం ఎస్ కె ప్రోగ్రామ్ మేనేజర్ జైప్రకాష్,ఆఫీసర్ గీత ప్రవళికా,బంధన్ సంస్థ ఉత్తమ్ మార్జిట్,నాగరాజు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో మైనార్టీ సోదరులు ఇఫ్తార్ విందు

**కామారెడ్డి జిల్లా మార్చి13 (ప్రజాక్షేత్రం)**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఆర్టీసీ డిపో లో శుక్రవారం ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపో మేనేజర్ రవి కుమార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సలీం,కార్యదర్శి హఫీస్,సయ్యద్ ఇంతియాజ్ , కండక్టర్లు, డ్రైవర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కుత్బుల్లాపూర్ జోన్ ప్రత్యేక చర్యలు

- కుత్బుల్లాపూర్ జోన్ వ్యాప్తంగా ఈ–వేస్ట్ సేకరణ కేంద్రాలు అందుబాటులో ప్రజలు సహకరించాలి– జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ పిలుపు

**కుత్బుల్లాపూర్,మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

కుత్బుల్లాపూర్ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ జోన్‌లో ప్రత్యేక ఈ-వేస్ట్ సేకరణ డ్రైవ్‌ను నిర్వహించనున్నారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని మార్చి 14 మరియు 15 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి చేపట్టనున్నట్లు కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ లలిత్ కుమార్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ప్రజలు తమ వద్ద ఉన్న పాత ఎలక్ట్రానిక్ పరికరాలు, వినియోగం ముగిసిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను బాధ్యతాయుతంగా మున్సిపల్ అధికారులకు అప్పగించాలని ఆయన సూచించారు. ఇందుకోసం కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చింతల్ సర్కిల్ పరిధిలో జగద్గిరిగుట్ట వార్డు కార్యాలయం, చింతల్ వార్డు కార్యాలయం, రంగారెడ్డి నగర్ బస్తీ దవాఖానలో ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు అందుబాటులో ఉంటాయి. జీడిమెట్ల పరిధిలో గాయత్రీ నగర్ మరియు పద్మా నగర్ వార్డు కార్యాలయాలు కేంద్రాలుగా పనిచేస్తాయి. కొంపల్లి సర్కిల్‌లో దూలపల్లి కమ్యూనిటీ హాల్, సుభాష్ నగర్ వార్డు కార్యాలయం, సాయిబాబా నగర్ రామ్ లీలా మైదానంలో కూడా వ్యర్థాలను సేకరించనున్నారు. గాజులరామారం పరిధిలో శ్రీవేన్ ఎన్క్లేవ్ మరియు శ్రీరామ్ నగర్ కమ్యూనిటీ హాల్ కేంద్రాలుగా నిర్ణయించగా, నిజాంపేట్ సర్కిల్ కార్యాలయం మరియు బాచుపల్లి వార్డు కార్యాలయాల్లో కూడా ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దుండిగల్ పరిధిలో బహదూర్‌పల్లి, బౌరంపేట్, దుండిగల్ వార్డు కార్యాలయాల్లో కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే మేడ్చల్ పరిధిలో శామీర్‌పేట్ ఆఫీస్, పుదూర్-కిష్టాపూర్ వార్డు ఆఫీస్, గుండ్లపోచంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రజలు తమ ఈ-వేస్ట్‌ను అందజేయవచ్చని అధికారులు తెలిపారు. సేకరణ కేంద్రాల ఖచ్చితమైన లొకేషన్లను తెలుసుకోవడానికి మున్సిపల్ అధికారులు ప్రత్యేక క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ స్టేషన్‌లో క్రీడా సందడి...వాలీబాల్ కోర్టు ప్రారంభించిన కుత్బుల్లాపూర్ డిసిపి

- ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు కొత్త రూపం...జీడిమెట్లలో వాలీబాల్ కోర్టు
- యువతకు స్పోర్ట్స్ మెసేజ్...పోలీసుల వినూత్న ప్రయత్నం

**కుత్బుల్లాపూర్ మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి, ఏసీపీ బాలగంగిరెడ్డి ప్రారంభించారు. పోలీసు సిబ్బందిలో పని ఒత్తిడిని తగ్గించడంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ఈ వాలీబాల్ కోర్టును ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ, పోలీసుల ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే ఫ్రెండ్లీ పోలీసింగ్లో భాగంగా జీడిమెట్ల ప్రాంత ప్రజలు, యువతను కూడా క్రీడల వైపు ఆకర్షించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. యువత మాదక ద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. కార్యక్రమం అనంతరం జీడిమెట్ల పోలీస్ సిబ్బంది మరియు స్థానిక యువకుల మధ్య ఫ్రెండ్లీ వాలీబాల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్ ఆసక్తికరంగా సాగి అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల గడ్డం మల్లేశం,డి ఐ,వివిధ సెక్టార్ల ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు.

**నారాయణపేట్ మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

కొత్తపల్లి మండలంలోని బూనేడు గ్రామంలో అక్రమంగా నిల్వంచన రేషన్ 19 బస్తాల(7. క్వింటాళ్ల బియ్యం) పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నారు. అక్రమ నిల్వదారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు – సీఐ అశోక్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మార్చి 13(ప్రజాక్షేత్రం);**

పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. అశ్వాపురం మండల పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 BNSS (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీఐ తెలిపారు.

1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.
2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.
3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సీఐ ఆదేశించారు.

ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని సీఐ అశోక్ రెడ్డి హెచ్చరించారు

## 8వ వార్డు కౌన్సిలర్ కొత్త గొల్ల సోమశేఖర్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు

**సదాశివపేట టౌన్ మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

వార్డు కౌన్సిలర్ కొత్త గొల్ల సోమశేఖర్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైన మాసమని, రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపడుతూ, అల్లాకు ప్రార్థనలు నిర్వహిస్తూ, అల్లా ఆశీర్వాదములు పొందుతారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఫరీద్, మహిమద్దీన్,బద్దాద్,జమీర్, బందేలీ,నిజాం,అల్తాఫ్, మోహి,అజ్జు,యదు,ముస్తఫా, మొహమ్మద్,ఫయాజ్,అల్తాఫ్, అక్బర్ హుస్సేన్,కౌన్సిలర్ నసీరుద్దీన్,రత్నాకర్ రెడ్డి,కొల్కూర్ ప్రవీణ్,రామ్ రెడ్డి,అంజన్న, కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం

**కామారెడ్డి జిల్లా మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

జనగణన 2027 కు సంబంధించిన ఎస్జీటీ ఉపాధ్యాయులందరికీ ఎన్యూమరేటర్ గా విధులు కేటాయించగలరు. ఎల్ ఎఫ్ ఎల్ మరియు సీనియర్ ఎస్ జి టి ఉపాధ్యాయులకు 2027 జనగణన లో సూపర్వైజర్ గా డ్యూటీలు కేటాయించగలరు.అర్హీత సెలవులకు సంబంధించినటువంటి డ్యూటీలను మాత్రం నాన్ ఎస్జీటీలకు కేటాయిస్తున్నారు.కావున ఇటువంటి వ్యత్యాసాలను సరిచేసి SGT ఉపాధ్యాయులందరికీ ఎన్యూమరేటర్ గా డ్యూటీలుపెంచగలరు. విద్యావ్యవస్థలో ఎస్జీటీలను చిన్నచూపు చూస్తూ అవకాశాలు అందకుండా చేస్తున్నారు.దీనికి సబ్ కలెక్టర్ కొప్పిశెట్టి డాక్టర్ కిరణ్మయి స్పందిస్తూ ఈ అంశంపై కలెక్టర్ విన్నవిస్తూ న్యాయం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్,బాన్సువాడ మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి వారి హనుమాన్లు,కోశాధికారి శ్రీనివాస్ నాయక్,ఉపాధ్యక్షులు సంజయ్, శ్రీకాంత్, సీనియర్ ఉపాధ్యాయులు అజ్మీర విట్టల్,పండరి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాగే నీరు కలుషితమైతే....
# మరి తాగేది ఎలా

**రాజేంద్రనగర్, మార్చి 13(ప్రజాక్షేత్రం):**
తాగే నీరు కలుషితమైతే మరి తాగేది ఎలాగని హిమాయత్ సాగర్ బస్తివాసులు అధికారులపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం కలుషిత నీరు సరఫరా అయింది, కొన్ని రోజుల నుండి ఈ విషయంపై సంబంధిత అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోవడం లేదని దగ్గరలో ఉన్న ఫిల్టర్ షెడ్ ప్రాంతానికి స్థానికులు భారీగా చేరుకొని తమ సమస్యలను చెబుతున్నా ఎవరు పట్టించుకోవడంలేదని జలమండలి అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారితో వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేయడంతో నీరు రంగు మారి ఉండవచ్చని మాట్లాడారు. ఎక్కడైనా పైప్ లీకేజీ జరిగితే తక్షణమే మరమ్మత్తులు చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని అధికారి తెలిపారు. సమస్యను పరిష్కారం కాకపోతే కలెక్టర్ను ముట్టడిస్తామని స్థానికులు అధికారులకు హెచ్చరించారు.

## సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవంలో
# పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపాడు మార్చి 13(ప్రజాక్షేత్రం)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం,సందేల్ల రామాపురం గ్రామంలో నిర్వహించిన సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ జాతర గిరిజనుల ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన గొప్ప పండుగ అని పేర్కొన్నారు.ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, సారపాక సర్పంచ్ కిషోర్ నాయక్,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉగాది పండుగ వస్తున్నా ఉపాధి బకాయిలు ఇవ్వర.

**మక్తల్ మార్చి 13 (ప్రజాక్షేత్రం):**
వనపర్తి జిల్లా అమరచింత మండలం కొంకానివానిపల్లి శుక్రవారం నాడు జరుగుతున్న ఉపాధిహామీ కూలీలను ఉద్దేశించి. తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యస్. అజయ్ మాట్లాడుతు. మహాత్మా జాతీయ ఉపాధి హామీ పతకంను కేంద్రం లోని బీజేపీ పేరు వి బి జి రామ్గా పేరును మార్చుతు కేంద్రం 90%రాష్ట్రం 10%. నిధులను భరించే నిబంధన లను మర్చి కొత్త చట్టం తేవడం ద్వారా కేంద్రం 60%. రాష్ట్రం 40%నిధులను భరించలనే దానితో రాష్ట్రలల్లో ఆదాయం లు తగ్గుతున్న తరుణంలో ఇవిదంగా అదనంగా కేంద్రం బారాలు మోపడం సిగ్గు మాలిన చర్య గా ఉన్నదని దుయ్యాబాట్టరు. అలాగే సంక్రాతి పండగ నుంచి కూలి పనులు చేస్తున్న కూలి డబ్బుల బకాయిలు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో కనీస వసతులు టెంట్ల సౌకర్యంమంచినీటిసౌకర్యం లు లేవని ప్రతి గ్రామం లోపంచాయతీ కార్యదర్శి లు తాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలనీ ఉన్న ఇక్కడ అటువంటి కనీస వసతులు ఎందుకు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. రోజు కూలి 307కాకుండా 800ఇవ్వాలని డీమాండ్ చేశారు ప్రతి ఏడాదికి 200రోజుల పనిదినా లు కల్పించాలని డీమాండ్ చేశారు.ఉపాధిపనికిఏడాదికి 2లక్షల కోట్లు బడ్జెట్ కేటాయిచాలని కోరారు. పని ప్రదేశం లోరోజు కూలీలకు ఓ ఆర్ యస్ ప్యాకేట్ లు అందించాలని సూచించారు. అలాగే పనిముట్లు తట్ట పారా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు ఇవ్వాలని డీమాండ్ చేశారు. వామ పక్షాల మద్దతుతో వచ్చిన ఉపాధి పతకంను బీజేపీ క్రమేననిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్ను తున్నదనితెలిపారు. ఈ కార్యక్రమంలోసంఘం మండలఅధ్యక్షులు కె. శంకర్ మొగిలిన్న. కృష్ణ. నరేందర్. సత్యమ్మ. రా మేశ్వరమ్మ. పకిరన్న చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు

# శంకర్ పల్లి మండల ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలి.

- శంకర్ పల్లి మండల ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలి.
- టెన్త్ క్లాస్ పర్మిషన్ లేకుండానే అడ్మిషన్స్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల.
- శ్రీ చైతన్య టెన్త్ క్లాస్ పర్మిషన్ ఉందా అని ఎంఈఓ కి ఫోన్ చేసి అడిగితే ఉందని సమాధానం ఇచ్చారు.
- డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ కమిషనర్ కి వినతి.
- పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ డిమాండ్.



**శంకర్ పల్లి మార్చి 13(ప్రజాక్షేత్రం):**
శంకర్ పల్లి ఎంఈఓ, జన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ అక్బర్ పై విచారణ జరిపించాలని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ నవీన్ నికోలాస్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండల ఎంఈఓ, జన్వాడ గ్రామ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ అయినటువంటి ఎండీ. అక్బర్ పై విచారణ విచారణ జరిపించాలి. మండల ఎంఈఓ అక్బర్ 2015 ఆగస్టు నుండి శంకర్ పల్లి మండల ఎంఈఓ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు స్కూల్స్ కి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. 2009 విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా మండలంలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్లో బుక్స్ యూనిఫామ్స్ షూస్ అమ్ముతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. శంకర్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య కార్పొరేట్ స్కూల్ కి ప్రస్తుతానికి కూడా టెన్త్ క్లాస్ పర్మిషన్ లేదు. అయినా టెన్త్ క్లాస్ అడ్మిషన్స్ తీసుకోవడం జరిగింది. దీనిపైన పిడిఎస్ యు నాయకులు ఎంఈఓ కి కాల్ చేస్తే పర్మిషన్ ఉంది అని చెప్పడం జరిగింది. అదే విధంగా జన్వాడ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం వెచ్చించిన పియం శ్రీ నిధులు దాదాపు తొమ్మిది లక్షల రూపాయలను ఏమి చేశారు. వీటిపై విచారణ జరపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) రంగారెడ్డి జిల్లా కమిటీ గా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ ఉన్నారు.

## శ్రీఆంజనేయ స్వామి దీక్ష స్వాముల17వ సామూహికమహా మండల పూజ కరపత్రాల ఆవిష్కరించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.

**కామారెడ్డి జిల్లా మార్చి13 (ప్రజాక్షేత్రం):**
కామారెడ్డి జిల్లా బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని రాష్ట్ర వ్యవసాయ సలహా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో శుక్రవారం సాయంత్రం శ్రీ ఆంజనేయ స్వామి దీక్షా స్వాముల 17వ మహా మండల పూజ కరపత్రాలను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కరకములచే ఆవిష్కరించారు మార్చి 21న విశ్వశాంతి కొరకు అష్టోత్తర శత కుండాత్మక (108) సుందరకాండ పారాయణ సహిత 162 వ శ్రీ హనుమాన్ మహా యజ్ఞం,శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, వడల పూజ మహోత్సవం చేపట్టుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుందరకాండ పారాయణ సహిత మహా యజ్ఞం మార్చ్ 21 న శనివారం నాడు ప్రారంభమై 22 ఆదివారం మధ్యాహ్నం ఒంటి వరకు నిర్విరామంగా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ మహోత్సవంలో శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ ప్రతినిధులు అంబిలిపూర్ రాజు స్వామి,పాలకుర్తి దత్తు స్వామి,తులసి రామ్ మారుతి స్వామి, కల్లేటి వెంకటరమణ స్వామి, నరేష్ స్వామి,విజయ స్వామి,ప్రశాంత్ రెడ్డి స్వామి, శ్రీనివాస్స్వామీ,వేణుగోపాల్ రెడ్డి స్వామి,మహేష్స్వామి,శివరాజ్ స్వామి,అర్జున్ స్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు
# తెలిపిన జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మార్చి 13(ప్రజాక్షేత్రం):**
రేపటినుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.
పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలను రాయాలని కోరారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ముందుగానే చేరుకుని,నిబంధనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని సూచించారు.

## పలు సమస్యలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని కలిసి వినతి పత్రం అందజేసిన ఆశా వర్కర్లు

**పినపాక మార్చి 13 (ప్రజాక్షేత్రం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్లు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని కలిసి వినత పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తమకు ఎదురవుతున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తారా, పినపాక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రమాదేవి,కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుణ్యవతి తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## సంక్రాంతి పల్లి గ్రామపంచాయతీ లో ఉపాధి వేతన దారులకు అవగాహన కార్యక్రమం

**బంగారుపాలెం మార్చి13(ప్రజాక్షేత్రం)**
చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం సంక్రాంతి పల్లి గ్రామపంచాయతీ నందు శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను వి బి జి రామ్ జి గా పేరు మార్చడం జరిగినది. దీనిపై ఉపాధి వేతన దారులకు అవగాహన కార్యక్రమం క్షేత్రస్థాయిలో ఫీడర్ ఛానెల్ వర్క్ దగ్గర ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధనపు పథక సంచాలకులు మల్లికార్జున జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుండి రావడం జరిగింది. ఉపాధి ( వి బి జి రామ్ జి )సిబ్బందికి కొన్ని హెచ్చరికలు చేయడం జరిగింది. ప్రతి పంచాయతీ నందు జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సీజన్ నందు అందరికీ పని కల్పించాలని, దీనిపై అధికారులు కూలీలచే ప్రతిజ్ఞ చేయించారు. 100 రోజుల నుండి 125 రోజుల వరకు కేంద్ర ప్రభుత్వం ( వి బి జి రామ్ జి )లో పెంచింది.పంచాయతీ అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 60% వేతనాలు 40% మెటీరియల్ రూపంలో మనకు బడ్జెట్ కేటాయించడం జరిగింది. కావున అందరూ( వి బి జి రామ్ జి) ఈ యొక్క పథకాన్ని రైతులు ,ఉపాధి వేతన దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో గ్రామపంచాయతీ కూలీలు, అధికారులు,మండల ఏపీవో దినకర్ పాల్గొన్నారు.

## ఆర్ ఎల్ నగర్‌లో 'లిటిల్ లెర్నర్స్' ప్లే స్కూల్ ప్రారంభం

**నాగారం,మార్చి 13(ప్రజాక్షేత్రం):**
ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని ఆర్ ఎల్ నగర్, వినాయక్ నగర్‌లో 'లిటిల్ లెర్నర్స్' ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. చిన్న వయసులోనే పిల్లలకు మంచి విద్యతో పాటు సంస్కారాలు అందించే విద్యాసంస్థలు మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందాడి శ్రీనివాస్ రెడ్డి, పొట్ట పరమేష్, పంగ శ్రీహరి, కస్తూరి రవి తదితరులు పాల్గొన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ మానసా దేవి అతిథులను స్వాగతించి కార్యక్రమాన్ని నిర్వహించారు.

# యువత మేలుకో గంజాయి మానుకో

- **డిఎస్పి శివన్ నాయుడు.**
- **మండలంలో ఈగల్ టీం ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో అవగాహన సదస్సులు.**

**బూర్గంపాడు మార్చి 13(ప్రజాక్షేత్రం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని పలు గ్రామాల్లో హైదరాబాద్ ఈగల్ టీం కి చెందిన డి యస్ పి శివన్ నాయుడు అధ్యక్షతన గంజాయి, డ్రక్స్ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసారు. ముందుగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గంజాయి,డ్రాక్స్ పై అవగాహన కల్పించే విధంగా పలు అంశాల పై సలహాలు,సూచనలు చేశారు. అనంతరం లక్ష్మీపురంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని గంజాయి,డ్రగ్స్ పై ఈగల్ టీమ్ డీఎస్పీ శివన్ నాయుడు మాట్లాడుతూ యువతకు ప్రాణంతకరమైన గంజాయి డ్రక్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం బూర్గంపహాడ్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పి శివన్ నాయుడు మాట్లాడుతూ ప్రధానంగా హైదరాబాద్ కు వస్తున్న గంజాయి పెద్ద మొత్తంలో భద్రాద్రి వారధి మీదుగా రకరకాల ఉపాయాలతో చెక్ పోస్టులు దాటి వస్తుంది అని అన్నారు,కావున సమాచారం తెలిసిన ప్రజా ప్రతినిధులు ,యువత టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇస్తే లక్షల మంది జీవితాల భవిషత్ కు సహకారుకులు అవుతారు అని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు అని కోరారు. అనంతరం సారపాకలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని గంజాయి,డ్రక్స్ పై అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు. అనంతరం గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి పోము అని ప్రతిజ్ఞ చేయించి, పలు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.యువత మేలుకో గంజాయి మానుకో" అనే నినాదాలు చేశారు.ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురు అధికారులు, నాయకులు గంజాయి నిర్మూల దిశగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ టీం డిఎస్పి శివన్ నాయుడు, పాల్వంచ సర్కిల్ డిఎస్పి సతీష్ కుమార్ లు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ ప్రసాద్, ఎంఈఓ ఎదు సింహ రాజు గారు, బుర్గంపహాడ్ ఎస్సై ప్రసాద్, ఈగల్ ఫోర్స్ ఎస్సై కుమార్ స్వామి, బూర్గంపహాడ్ ఎస్సై దేవ్ సింగ్, పాల్వంచ ఫారెస్ట్ రేంజ్ డి ఆర్ ఓ క్రాంతి కుమార్, బాయ్స్ హైస్కూల్ బూర్గంపహాడ్ ప్రధానోపాధ్యాయురాలు రవిలాదేవి, లక్ష్మీపురం గురుకుల పాఠశాల, కళాశాల, ప్రిన్సిపాల్ అదేవిధంగా శ్రీనివాసా విద్యానికేతన్ చైర్మన్, జడ్పిహెచ్ఎస్ సారపాక ప్రధానోపాధ్యాయురాలు,బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న,యువ నాయకులు భజన ప్రసాద్, సారపాక ఉప సర్పంచ్ రమేష్, రెడ్డిపాలెం ఉపసర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సారపాక పంచాయతీ ఈవో మహేష్, లక్ష్మీపురం గ్రామ పెద్దలు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఇంగువ రమేష్ అదేవిధంగా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, మండల ఆటో యూనియన్ సభ్యులు,యువత పాల్గొన్నారు.

# గ్యాస్ లేక కట్టెల పొయ్యి పై వంట. విద్యార్థులకు భోజనం సంక్షోభంలో!

- **కమర్షియల్ గ్యాస్ కొరత...హాస్టళ్లలో అత్యవసర పరిస్థితి!**
- **గ్యాస్ లేకపోతే హాస్టళ్లు మూసే పరిస్థితి– యజమానుల హెచ్చరిక**

**కుత్బుల్లాపూర్,మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

దేశవ్యాప్తంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా తగ్గిపోవడం వల్ల కుత్బుల్లాపూర్ పరిధిలోని మైసమ్మగూడ ప్రాంతంలోని ప్రైవేట్ హాస్టళ్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో హాస్టల్ నిర్వాహకులు విద్యార్థులకు భోజనం అందించేందుకు కట్టెల పొయ్యులపై వంట చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధారణంగా వందలాది మంది విద్యార్థులు నివసించే ఈ హాస్టళ్లలో ప్రతిరోజూ భారీ స్థాయిలో ఆహారం సిద్ధం చేయాల్సి ఉంటుంది.అయితే ఇటీవల కమర్షియల్ సిలిండర్లు సమయానికి అందకపోవడంతో వంట ఏర్పాట్లు పూర్తిగా దెబ్బతిన్నాయని నిర్వాహకులు చెబుతున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తాము తీవ్ర కష్టాలతో కట్టెల పొయ్యులపై వంట చేస్తున్నామని తెలిపారు. అయితే కట్టెలు కూడా సులభంగా దొరకని పరిస్థితి నెలకొనడంతో సమస్య మరింత తీవ్రమైందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఒకవైపు గ్యాస్ దొరకకపోవడం, మరోవైపు కట్టెల కొరత కారణంగా హాస్టళ్ల నిర్వహణ కష్టసాధ్యంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా ఎందుకు తగ్గిందనే విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సరఫరా వ్యవస్థలో లోపాలా? లేక మధ్యవర్తుల నిర్లక్ష్యమా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. స్థానికంగా గ్యాస్ అందుబాటులో లేకపోవడం వల్ల హాస్టల్ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ,దీనిపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందనిj స్థానికులు అంటున్నారు. ప్రస్తుతం పరిస్థితి ఇలాగే కొనసాగితే విద్యార్థులు ఫీజులు చెల్లించేందుకు వెనుకంజ వేయవచ్చని, దీంతో హాస్టళ్ల నిర్వహణ పూర్తిగా కష్టాల్లో పడే ప్రమాదం ఉందని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చివరికి హాస్టల్ యజమానులు ఆర్థికంగా నష్టపోయి హాస్టల్స్ మూసే పరిస్థితి రావచ్చని వారు హెచ్చరిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భోజన సదుపాయాలు దెబ్బతినకుండా చూడాలని హాస్టల్ నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారు.

# "అక్రమ షెడ్డు పూర్తి దశలో...టౌన్ ప్లానింగ్ అధికారులు చూస్తూ చూస్తూ ఊరుకుంటున్నారా?"

- **"జీరో పర్మిషన్ షెడ్డు...20 రోజులుగా చర్యలు లేవు!"**
- **"చర్యలు తీసుకుంటాం అన్న మాటే...షెడ్డు పూర్తి దశలో!"**

**కుత్బుల్లాపూర్,మార్చి 13 (ప్రజాక్షేత్రం)**

దుండిగల్ సర్కిల్ పరిధిలోని బహదూర్‌పల్లి టెక్ మహీంద్రా ఎదురుగా జీరో పర్మిషన్‌తో నిర్మిస్తున్న భారీ షెడ్డు వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారుతోంది. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో ఆశ్చర్యకరమైన మౌనం పాటిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణంపై ఇప్పటికే రెండు సార్లు వార్త కథనాలు వెలువడినప్పటికీ టౌన్ ప్లానింగ్ ఏసిపి మాత్రం "చర్యలు తీసుకుంటాం" అనే మాట తప్ప ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకున్నట్లు కనిపించడం లేదు. ఇదే సమయంలో నిర్మాణ పనులు మాత్రం వేగంగా సాగి ప్రస్తుతం షెడ్డు పూర్తికి చేరువలో ఉండటం గమనార్హం.

**నోటీసులు ఇచ్చారా?..వివరాలు ఎందుకు రహస్యం?**

ఈ నిర్మాణంపై ఇప్పటివరకు ఎన్ని నోటీసులు జారీ చేశారన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. నిజంగా నోటీసులు ఇచ్చి ఉంటే వాటి వివరాలను వెల్లడించడంలో అభ్యంతరం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బహదూర్‌పల్లి టెక్ మహీంద్రా సమీపంలో నిర్మిస్తున్న ఈ భారీ షెడ్డు కు దుండిగల్ సర్కిల్ లేదా హెచ్ఎండిఏ నుంచి ఎలాంటి అనుమతులు ఉన్నాయా అనే అంశం కూడా సందేహాస్పదంగా మారింది. ఒకవేళ అనుమతులు ఉన్నట్లయితే వాటి పత్రాలను మీడియాకు చూపించడంలో అధికారులకు అభ్యంతరం ఎందుకన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి ఈ అక్రమ షెడ్ నిర్మాణంపైన చర్యలు తీసుకుంటారా...లేక మౌనంగానే ఉంటారా? వేచి చూడాలి.

# గ్రామ అభివృద్ధికి కమిటీలు కృషి చేయాలి: సీఐ నరేష్

**సంగారెడ్డి,మార్చి 13(ప్రజా క్షేత్రం):**

గ్రామ అభివృద్ధి కమిటీలు గ్రామాల అభివృద్ధికి కృషి చేసి ఆదర్శంగా నిలవాలని అమీన్‌పూర్ సీఐ నరేష్ సూచించారు. బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అదెల్లి రవీందర్ ఆధ్వర్యంలోకమిటీ సభ్యులు అమీన్‌పూర్ సీఐ నరేష్, ఎస్ఐ విజయరావును కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ నరేష్ మాట్లాడుతూ అభివృద్ధి కమిటీలు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అన్ని రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా సమిష్టి కృషి చేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు. రవీందర్ నాయకత్వంలో కమిటీ మంచి పనులు చేయాలని ఆకాంక్షించారు. కమిటీ అధ్యక్షుడు అదెల్లి రవీందర్ మాట్లాడుతూ సీఐ ఇచ్చిన సూచనలు ఎంతో విలువైనవని, వాటిని అమలు చేస్తూ మంచి ప్రణాళికతో ముందుకు వెళ్లి శాశ్వత అభివృద్ధి సాధించే దిశగా కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు పిర్జపతి సత్యనారాయణ, నక్కల కిష్టయ్య, కార్యదర్శి బంటు రమేష్, దండు జ్ఞానేశ్వర్, కోశాధికారి బంటు శివ, కార్యవర్గ సభ్యులు బంటు ప్రవీణ్, ఎడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 13(ప్రజాక్షేత్రం):**

పాల్వంచ పట్టణంలోని బోలోరిగూడెం ప్రాంతంలో ఉన్న వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం, వసతి పరిస్థితులు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి, అక్కడ నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నిత్యావసర సరుకులు, కూరగాయలు తదితర ఆహార పదార్థాల నిల్వలను పరిశీలించారు. సరుకుల నాణ్యత, నిల్వ విధానం, స్టాక్ రిజిస్టర్ వివరాలను పరిశీలించి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, వంటశాల నిర్వహణ, పరిశుభ్రత పరిస్థితులను కూడా పరిశీలించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన, పోషకాహారం పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన వసతి, పోషకాహారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వసతి గృహాల నిర్వహణను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో తాసిల్దార్ ధారా ప్రసాద్,సంబంధిత శాఖల అధికారులు,వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పండుగల కోసం ఏర్పాటు చేసిన బేబీ పౌండ్ అధికారుల నిర్లక్ష్యానికి బలి

- **శానిటేషన్ పర్యవేక్షణ ఎక్కడ అంటూ అధికారులపై స్థానిక ప్రజల ప్రశ్న**
- **చెత్తతో నిండిన కట్ట మైసమ్మ చెరువు బేబీ పౌండ్**

**కుత్బుల్లాపూర్,మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

కొంపల్లి సర్కిల్ పరిధిలోని సూరారం ప్రాంతంలో కట్ట మైసమ్మ చెరువు పక్కన ఏర్పాటు చేసిన బేబీ పౌండ్ ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యానికి గురై ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. సాధారణంగా బతుకమ్మ పండుగ మరియు వినాయక చవితి నిమజ్జనాల సమయంలో మాత్రమే ఈ బేబీ పౌండ్‌లో నీటిని నిల్వ ఉంచి, పండుగలు పూర్తయ్యాక శానిటేషన్ అధికారులు ఆ నీటిని పూర్తిగా తొలగించాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం పండుగలు ముగిసి కొని నెలలు గడిచినా కూడా బేబీ పౌండ్‌లో నీరు అలాగే నిల్వ ఉండడం స్థానికుల్లో ఆగ్రహం కలిగిస్తోంది. దీనికి తోడు కొందరు చెత్త, కుళ్ళిపోయిన ఆహార పదార్థాలు వేయడంతో అక్కడ తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో ఆ ప్రాంతం గుండా వెళ్లే ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ బేబీ పౌండ్ దుర్వాసనతో ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పండుగల సమయంలో మాత్రమే వినియోగించే బేబీ పౌండ్‌ను వెంటనే శుభ్రం చేసి, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజారోగ్యానికి ముప్పు కలిగించేలా మారుతున్న ఈ పరిస్థితిపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారా లేదా అన్నది చూడాల్సి ఉంది.

# నర్సంపేట పదో వార్డులో పర్యటిచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్

**నర్సంపేట మున్సిపల్ మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్ 10 వార్డ్ కౌన్సిలర్ హనుమకొండ శ్రీధర్ వార్డులో పర్యటించి డ్రైనేజీలు, వాటర్ సమస్యలు, నల్ల కనెక్షన్లు, రోడ్లు, కరెంటు స్తంభాలు, పెద్ద కాలువ, తదితర సమస్యల గురించి తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు ఈ కార్యక్రమంలో 10వ వార్డు ముఖ్య నాయకులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## పాల్వంచ బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 13(ప్రజాక్షేత్రం):**

పాల్వంచ పట్టణంలోని బోలోరిగూడెం ప్రాంతంలో ఉన్న వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం, వసతి పరిస్థితులు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి, అక్కడ నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నిత్యావసర సరుకులు, కూరగాయలు తదితర ఆహార పదార్థాల నిల్వలను పరిశీలించారు. సరుకుల నాణ్యత, నిల్వ విధానం, స్టాక్ రిజిస్టర్ వివరాలను పరిశీలించి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, వంటశాల నిర్వహణ, పరిశుభ్రత పరిస్థితులను కూడా పరిశీలించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన, పోషకాహారం పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన వసతి, పోషకాహారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వసతి గృహాల నిర్వహణను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో తాసిల్దార్ ధారా ప్రసాద్,సంబంధిత శాఖల అధికారులు,వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## షాబాద్ ఎంపీపీ కార్యాలయంలో ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక

**షాబాద్ మార్చి 13(ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఈ రోజు (ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజిఎస్) సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిసైడింగ్ అధికారి అదనపు పీడీ (ఈజీఎస్) సుభాషిణి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అపర్ణ, అంబుడ్స్‌మన్ సునీత, ఏఈ సునీత, డీవీఓ కొండలు, ఏపీడీ చరణ్ గౌతం, ఎస్ఆర్‌పీ నరసింహులు, ఏపీఓ వీరసింగ్, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు, డీఆర్‌పీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రజావేదికలో ఓపెన్ ఫోరం కొనసాగుతోంది. అలాగే రెండో బ్యాచ్ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం పూర్తైన సందర్భంగా వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

# గండుగులపల్లి ఏకలవ్య స్కూల్‌లో ఫుడ్ పాయిజన్

- **30 మంది విద్యార్థులు అస్వస్థత**
- **సిబ్బంది నిర్లక్ష్యమే కారణం: మాజీ ఎమ్మెల్యే**

**దమ్మపేట,మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైన విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పరామర్శించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాఠశాలకు చేరుకున్న ఆయన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పలు ప్రాంతాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రం భారీ నిధులు ఇస్తున్నామని చెప్పుకుంటున్నా విద్యార్థులకు అందుతున్న ఆహారం నాణ్యతను పర్యవేక్షించే వారు లేరని ఆరోపించారు. కుళ్లిన కూరగాయలతో నాణ్యతలేని భోజనం పెట్టడం వల్లే ఈ ఘటన జరిగిందని అన్నారు. సుమారు 30 మంది గిరిజన విద్యార్థులు అస్వస్థతకు గురవడం సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థులు ఆసుపత్రిపాలవుతున్నా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. విద్యారంగాన్ని నంబర్ వన్‌గా మారుస్తామని చెప్పుకునే ప్రభుత్వం విద్యార్థుల భద్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ ఘటనపై తక్షణమే ఉన్నతస్థాయి విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థుల ప్రాణాలతో ఎవరైనా ఆడుకుంటే సహించేది లేదని హెచ్చరించారు.

## పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు.

- **పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు – జిరాక్స్ సెంటర్లకు తాళాలు.**
- **జిల్లా ఎస్పీ సునీత రెడ్డి.**

**వనపర్తి,మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

జిల్లాలో జరగనున్న పదవ తరగతి ( ఎస్ ఎస్ సి ) వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు.

జిల్లాలోని 37 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 7,212 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతలు కాపాడేందుకు బి ఎన్ ఎస్ ఎస్ -2023 ప్రకారం సెక్షన్ 163 (పాత 144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడం నిషేధమని పేర్కొన్నారు.

ఈ ఆంక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. ప్రతి పరీక్షా రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సెక్షన్ 163 అమలులో ఉంటుందని చెప్పారు.

పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పరీక్షల సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

విద్యార్థులు ఎలక్ట్రానిక్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని సూచించారు. పరీక్షల సమయంలో ఇన్విజిలేటర్లు, పోలీసు సిబ్బంది మొబైల్ ఫోన్ల వినియోగాన్ని కూడా నిషేధించినట్లు చెప్పారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు పారదర్శకంగా జరిగేలా ప్రజలు, తల్లిదండ్రులు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## కంబాలపల్లి గ్రామంలో సర్పంచ్ ఇందూరి భారతమ్మ బాబు ఇల్లు భూమి పూజ

**సంగారెడ్డి మార్చి 13(ప్రజాక్షేత్రం):**

కంబాలపల్లి గ్రామ సర్పంచ్ ఇంధూరి భరతమ్మ బాబు ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేయటం జరిగింది ముఖ్య అధితులు CDC చెర్మెన్ గడీల రాంరెడ్డి, రెజింతల్ గ్రామ సర్పంచ్ ఆశిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షుడు భీంసేనారెడ్డి, .ఉపసర్పంచ్ కుమ్మరి పార్వతమ్మ, ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, .సభ్యుడు ప్రభు,సభ్యుడు ప్రభాకర్ రెడ్డి,సభ్యుడు మునీర్, కృష్ణ,నర్సిములు,సురేష్. మేస్త్రీ, దుర్గా మేస్త్రీ,శివ తధితరులు పల్గొనడం జరిగింది.

## కుమ్మర సంఘం ఆధ్వర్యంలో అట్టహాసంగా కవయిత్రి మొల్లమాంబ జన్మదిన వేడుకలు

**వలిగొండ మార్చి 13(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నేడు శ్రీశ్రీశ్రీ కవయిత్రి మొల్లమాంబ జన్మదినం పురస్కరించుకొని వలిగొండ మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మొల్లమాంబ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి వలిగొండ మండల కుమ్మర సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ 16వ శతాబ్దపు ప్రఖ్యాత తెలుగు కవయిత్రి, మొల్ల రామాయణాన్ని సరళమైన, అందుబాటులో ఉండే భాషలోరాసినందుకు ప్రసిద్ధి చెందింది . గోపవరం (కడప జిల్లా)లోని ఒక కుమ్మరి కుటుంబంలో జన్మించిన ఆమె, రామాయణం రాయడం ద్వారా సంప్రదాయాలను ధిక్కరిస్తూ, బహుళ రసాలలోప్రావీణ్యాన్ని ప్రదర్శించింది. ఆమె స్ఫూర్తి ని ఆమె ఆశయాలను ఆదర్శనంగా తీసుకొని ముందుకెళ్తామని అన్నారు... ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి ఆరూరి వెంకటేశం వలిగొండ మండల బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి గారు జిల్లా కుమ్మర సంఘం నాయకులు గంగాధర్ దయాకర్ శనిగారం పాండు నానచర్ల ఆంజనేయులు రమేష్ పట్టణ అధ్యక్షులు పాలేర్ల మహేష్ నానచర్ల వెంకటేశం నానచర్ల రాములు మరియు మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వదంతులను నమ్మి మోసపోకండి

- **జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి,మార్చి 13 (ప్రజాక్షేత్రం)**

రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, జిల్లాలో ఎల్పీజీ గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ సీ .నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. అమెరికా - ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో చమురు మరియు ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడిందని వస్తున్న వార్తలు అవాస్తవమని తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పీజీ గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతోందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. గతంలో గ్యాస్ బుక్ చేసిన విధంగానే ప్రస్తుతం కూడా సరఫరా కొనసాగుతుందని,ఎలాంటి జాప్యం ఉండదన్నారు. జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ఆసుపత్రులు, విద్యాసంస్థల వసతి గృహాలు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు కూడా గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. గ్యాస్ కొరతపై వస్తున్న వదంతులు, అవాస్తవ ప్రచారాలను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మంచి మార్కులు సాధించాలి

- **వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు**

**వలిగొండ మార్చి 13(ప్రజాక్షేత్రం):**

వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించగా ఈ సమావేశంకి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ .రేపటి నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా ఉత్సాహంగా పాల్గొని పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు పరీక్షలలో మాస్కాపింగ్ ఎక్కడ జరగకుండా అధికారులు పకడ్బందీగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . మరియు పరీక్షల కేంద్రాలలో హాజరయ్య విద్యార్థులందరికీ పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎండి ఫర్దిన్ భువనగిరి సాయి,సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- **ఎస్సై యుగంధర్ గౌడ్**

**వలిగొండ మార్చి 13(ప్రజాక్షేత్రం):**

వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో ఎస్ ఎస్ సి, విద్యార్థులకు హాల్ టికెట్స్ మరియు ఎగ్జామినేషన్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్, సభాధ్యక్షులుగా స్థానిక ప్రధానోపాధ్యాయులు ఎస్, భాస్కర్ పాల్గొన్నారు యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యా ద్వారానే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని చదువును ఎక్కడా నిర్లక్ష్యం చేయకూడదని మీయొక్క భవిష్యత్తుకు ఇది మొదటి మెట్టుగా భావించి ముందుకి ఎదగాలని సూచించారు, సభాధ్యక్షులు భాస్కర్ సార్ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు వస్తుందని విద్య వల్లనే పేదరికం నిర్మూలించబడుతుందని ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా మీ యొక్క విద్యను ముందుకు సాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేందర్, సైదారెడ్డి,జి స్వామిరాజు, విజయనిర్మల,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# వసూళ్లకు నిలయాలు..అవినీతికి ఆనవాళ్లు...

- సబ్-రిజిస్ట్రేషన్.. కార్యాలయాలు..
- ఒక్కో డాక్యుమెంట్కు ₹1000 రూపాయలు...
- సంతకాలకు ₹100 చొప్పున వసూల్...
- షాద్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమార్కుల చేతివాటం.
- పలు సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతోంది *

**వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చి13 (ప్రజా-క్షేత్రం):**

రాష్ట్రంలో సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలు వసూళ్లకు నిలయాలుగా మారాయి. అవినీతికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. పత్రాలన్నీ సక్రమంగా ఉన్నా.. ఎంతోకొంత ముట్టచెబితేనే పక్కాగా పని అవుతుంది. కొందరు డాక్యుమెంట్ రైటర్లే వసూళ్ల రాయుళ్లుగా చలామని అవుతున్నారు. అధికారుల వాటా కలుపుకునే డాక్యుమెంట్ తయారీ ఖర్చుల కింద వసూలు చేస్తున్నారు. రాష్ట్రంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో తరచూ లంచాలు తీసుకుంటూ అధికారులు ఏసీబీకి పట్టుబడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి.. రిజిస్ట్రేషన్లు చేసి అందిన మేరకు దోచుకుంటున్నారు. ఆస్తి విలువను బట్టి కనీసం రూ.2 వేల నుంచి రూ.లక్షల వరకు వసూలు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్కు అనుకూలంగా పత్రాల తయారీకయ్యే ఖర్చులతో పాటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ముట్టజెప్పాల్సిన సొమ్మును డాక్యుమెంట్ రైటర్లు తీసుకుంటున్నారు. లింకు డాక్యుమెంట్లు సక్రమంగా లేకపోవడం, సాక్షులు అందుబాటులో లేకపోతే సర్దుబాటు చేయడం, రిజిస్ట్రేషన్ విలువ తగ్గించి చూపించేందుకు ముక్కు పిండి అదనంగా గుంజుతున్నారు.

**సంధ్యా వేళల్లో వసూల్....**

అన్న నమస్తే... మన షాప్ నుండి ఇవాళ ఎన్ని డాక్యుమెంట్లు వచ్చినాయి..? సార్ పంపిండు లేట్ అయితుంది త్వరగా చెప్పు..? అంటూ డాక్యుమెంట్ రైటర్ అదే గారికి ఓ వ్యక్తి డాక్యుమెంట్ కు వెయ్యి రూపాయలు చొప్పున సాయంత్రం వసూలు చేస్తూ జమ చేసిన నగదు సదర్ అధికారులు భాగస్వాములై పంచుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత సంతకానికి ₹100 చొప్పున వసూలు చేస్తున్నారు. ఇదెలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ అధికారులు దాడులు జరుగుతున్న అధికారులను మాత్రం చర్లం లేదని ప్రజలు నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# అంజిరెడ్డి సామాజిక సేవకు జాతీయ అవార్డు

- కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన లక్ష్మన్న గారి అంజిరెడ్డి
- ఆయన సేవలను గుర్తించిన బహుజన సాహిత్య జాతీయ అకాడమీ
- జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా నగరంలోని జాతీయ కార్యాలయంలో అవార్డు ఎంపిక పత్రాన్ని అందుకున్న అంజిరెడ్డి
- మార్చి 15న తిరుపతి లో జరిగే అల్ ఇండియా బహుజన రైటర్స్ కాన్ఫరెన్స్ వేదికలో అవార్డు అందుకోనున్నట్లు వెల్లడించిన నల్లా రాధాకృష్ణ
- సామాజిక ప్రజా సేవ చేయడమే తన జీవిత లక్ష్యంగా అంజిరెడ్డి వెల్లడి
- ముందు ముందు మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13(ప్రజాక్షేత్రం):**

ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త లక్ష్మన్న గారి అంజిరెడ్డికి జాతీయ స్థాయిలో గౌరవం దక్కింది. వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని రేగడి మామిడిపల్లి చెందిన విద్యావేత్త లక్ష్మన్నగారి అంజిరెడ్డి ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేస్తూ, ఇప్పుడు ఒక గొప్ప కీర్తిని సాధించారు. ఆయన చేసిన సేవలను గుర్తించి, బహుజన సాహిత్య జాతీయ అకాడమీ ఆయనకు జాతీయ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డుకు సంబంధించిన ఎంపిక పత్రాన్ని అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా నగరంలోని జాతీయ కార్యాలయంలో, అంజిరెడ్డి ఎంపిక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ, 'అంజిరెడ్డి తన జీవితాన్ని సామాజిక సేవకు అంకితం చేసి, ఎన్నో కష్టాలలో ప్రజల హక్కుల కోసం పనిచేశారని అన్నారు. ఆయన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం గర్వంగా ఉందని మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి వారికి తగిన ప్రోత్సాహం అవార్డు ద్వారా అందించడం జరుగుతుందని రాధాకృష్ణ చెప్పారు.

**జాతీయ అవార్డు గ్రహీత లక్ష్మణ్ణగారి అంజిరెడ్డి**

**నా జీవితం ప్రజా సేవకు అంకితం సేవా రత్న**

తమ జీవితం మొత్తం సామాజిక సేవకు అంకితమై ఉన్నట్లు తెలిపారు అంజిరెడ్డి. ఈ అవార్డు తనకు ఓ పాఠశాలాగా ఉండి, మరింత ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు అదే తన సంకల్పంగా ప్రకటించారు. 'ఇలాంటి అవార్డులు ప్రజల అవసరాలు మరింతగా అర్థం చేసుకోవడానికి తనను ప్రేరేపిస్తాయని మరింతగా బాధ్యత పెంచిందని పేర్కొన్నారు. నా జీవిత లక్ష్యం మాత్రం ప్రజా సేవే'' అని ఆయన అన్నారు. తన గ్రామం అలాగే మండల నియోజకవర్గంలో ప్రజా సమస్యలంపై నిత్యం ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుంటానని ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. మార్చి 15న తిరుపతిలో జరుగనున్న అల్ ఇండియా బహుజన రైటర్స్ 18 వ కాన్ఫరెన్స్ వేదికపై అంజిరెడ్డి ఈ అవార్డును అందుకుంటారని జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ వెల్లడించారు. అంజిరెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి, అనేక అవసరాల్లో ప్రజల కోసం పనిచేసిన నాయకుడిగా పేరు పొందారని పలువురు పేర్కొన్నారు.ఆయన జాతీయ అవార్డు పొందడం గొప్ప విషయమని చెప్పారు. సామాజిక సేవలో అంజిరెడ్డి తన ప్రజా సేవతో ప్రతిభ తో అంజిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ పర్యవేక్షిస్తూ, బహుజన సమాజానికి, పేదరికం నుంచి గట్టిగా పోరాడే వారికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పేదల విద్య, ఆరోగ్యం, మరియు సామాజిక న్యాయం కోసం అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించారుని అన్నారు. ఆయన మాటల్లో, ''ప్రజలు అవసరాలను, వారి జీవితాన్ని మార్చేలా, తన కృషి కొనసాగేలా ముందుండాలని ఆకాంక్షించారు. ఈ అవార్డుతో మరింత కొత్త ప్రజా సేవా కార్యక్రమాలను ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లూ అవార్డుతో, మరింత బాధ్యతలు, మరింత లక్ష్యాలు పెరిగాయని కూడా అంజిరెడ్డి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎచ్. విష్ణు, అవార్డుల కమిటీ రాష్ట్ర సభ్యులు కడ మంచి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు కేరాఫ్ అడ్రస్ జెబిఐటి ఇంజనీరింగ్ కాలేజ్

- జెబి గ్రూప్ విద్య సంస్థల కార్యదర్శి జె వి కృష్ణ రావు

**మొయినాబాద్ మార్చి 13(ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్ మున్సిపాలిటీ లోని జెబిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యా సంస్థ కార్యదర్శి జె వి కృష్ణరావు ఆధ్వర్యంలో తెలంగాణ లెవెల్ లో ఆరంబ్ 26 స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. మరియు 13 న రెండు రోజుల టోర్నమెంట్ కు చీస్ గెస్ట్ గా అనిల్ కుమార్ కరాటే ఇంటర్నేషనల్ మాస్టర్ కోచ్ రావడం జరిగింది మరియు డైరెక్టర్ సంజయ్, ప్రిన్సిపాల్ కృషమాచారీ, క్యాంపస్ అడ్మినిస్ట్రేషన్ దూబే,డీన్ దుదర్శన్, డీన్ కార్తీగేయన్.జెబి గ్రూప్ స్పోర్ట్స్ సీనియర్ ఫిసికల్ డైరెక్టర్ విగ్నేష్ ఆర్గనైజషన్ ఘనంగా నిర్వహించడం జరిగింది.

## మహిళా పోలీసులు ఆరోగ్యం పట్ల
# జాగ్రత్తలు తీసుకోవాలి

**రాజేంద్రనగర్, మార్చ్ 13(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ పోలీస్ అకాడమీలో మహిళలకు క్యాన్సర్ స్కానింగ్ శిబిరాన్ని శుక్రవారం పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ పోలీస్ అధికారులతో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళా పోలీస్ అధికారులు, ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. మహిళల్లో క్యాన్సర్ ను ముందుగానే గుర్తించడం కొరకు ఇలాంటి నివారణ చర్యలను ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించామని తెలిపారు. ముఖ్యంగా మహిళల్లో పెరుగుతున్న రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ క్యాన్సర్, (సర్వికల్ క్యాన్సర్) కేసులను దృష్టిలో ఉంచుకొని అర్హులైన మహిళలకు ప్రత్యేక స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో మహిళా పోలీస్ అధికారులు, మహిళా హోంగార్డు లు అలాగే అకాడమీ అధికారులు, సిబ్బంది పరీక్షలు చేయించుకున్నట్లు డాక్టర్లు తెలిపారు. వివాహిత మహిళలు 25 నుండి 65 సంవత్సరాల వయసు గల వారికి పాప్ స్నేహ పరీక్షలు నిర్వహించగా, 40 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసు గల మహిళలకు మామే గ్రాఫి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కేఆర్ కే ప్రసాద్, మధుకర స్వామి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ప్రతినిధులు, అకాడమీ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నెలలో కొడంగల్ లో జరిగే ఆవేదన
# దీక్షను జయప్రదం చెయ్యండి

- బీ వీ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్.

**వికారాబాద్ ఫిబ్రవరి 13(ప్ర-జాక్షేత్రం):**

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వికలాంగులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి ఉచిత ప్రయాణం కల్పించడం తోపాటు ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని సంఘం వికారాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెల్లడి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల అందరికీ ఆర్టీసీలో 100% రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ నివెంటనే నెరవేర్చాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేసినట్లు శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా సంఘ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభయాసం ఎన్నికల మేనిఫెస్టోలో 29వ అంశంలో తమ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ను అదే నడిపించి 6000 పెంచుతామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ 2016 చట్టాన్ని సమస్తవంతంగా అమలు చేస్తామని ఆర్టీసీలో వికలాంగులకు 100 శాతం రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని. రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తిస్తామని. అనేక హామీలు ఇచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న ఏ ఒక్క హామీని నెరవేర్చని తీరు బాధాకరమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు వెంటనే బాధ్యత తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన మాదిరిగానే తెలంగాణ వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకరం కల్పించేలా చర్యలు తీసుకోవడంతోపాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గ కొడంగల్ కేంద్రంగా వేలాదిమంది వికలాంగులతో వికలాంగుల ఆవేదన దీక్షను నిర్వహించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై విస్తృత పోరాటాలు కొనసాగిస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో జిల్లా నూతన ఇంచార్జ్ పోతురాజు సుధీర్ జిల్లా నూతన అధ్యక్షులు పసుల చంద్రయ్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు జిల్లా విద్యార్థి సంఘం నాయకుడు కడియ నరేష్ సంఘం జిల్లా నాయకులు ఊరడి హనుమంతు జిల్లా సీనియర్ నేత కమ్మరి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు ప్రస్తుతం ఉన్న గోదావరి ఘాట్లు, కొత్తగా నిర్మాణం చేపట్టాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 13(ప్రజాక్షేత్రం):**

వచ్చే సంవత్సరం జరగబోయే గోదావరి పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు ప్రస్తుతం ఉన్న గోదావరి ఘాట్లు, కొత్తగా నిర్మాణం చేపట్టే గోదావరి ఘాట్లు నాణ్యతతో పదికాలాలపాటు ఉండేలా ముఖ్యంగా గోదావరి వరదలకు కొట్టుకుపోకుండా నిర్మాణం చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సబ్ కలెక్టర్ ఛాంబర్ లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ పిఓ బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట కలిసి గోదావరి పుష్కరాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు గోదావరి ఘాట్లు వాజేడు వెంకటాపురం మధ్యలో ఉన్న సుబ్బంపేటలో ప్రత్యేక ఘాట్లు నిర్మాణం చేపట్టాలని అలాగే మల్లేపల్లి గ్రామంలో తప్పనిసరిగా గోదావరి ఘాట్లతో పాటు పురాతన దేవాలయాలను కూడా పూర్వ వైభవం తీసుకువచ్చి అభివృద్ధిలోకి తేవాలని గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులు తప్పనిసరిగా ఆ దేవాలయాలకు సందర్శిస్తారని కలెక్టర్కు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్న ఘాట్లను మరమ్మత్తులు చేయించాలని, అవసరం ఉన్నచోట తప్పనిసరిగా నూతనంగా ఘాట్లు నిర్మాణం చేపడతామని, అందుకు అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని అన్నారు. ఘాట్ల నిర్మాణం తో పాటు రోడ్లు కూడా మరమ్మతులు చేయించి కొత్తగా రోడ్ల నిర్మాణం చేపడతామని, సారపాక బ్రిడ్జి పక్కన గోదావరి ఘాట్ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు. అలాగే శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని ముఖ్యంగా భద్రాచలం పట్టణానికి వచ్చే అన్ని రూట్లో విద్యుత్ దీపాల అలంకరణ చేస్తామని, ప్రస్తుతము ఉన్న కరకట్టను ఎత్తు పెంచుతున్నామని అన్నారు. అనంతరం గోదావరి కరకట్ట పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించి సుందరయ్య నగర్ మరియు ముదిరాజ్ బజార్ కి సంబంధించిన ప్రజల కోరిక మేరకు ఈ డంపింగ్ యార్డ్ లో చెత్తను వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, డంపింగ్ యార్డ్ లో ఎవరైనా చెత్తను వేస్తే జరిమానా విధించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం జరిగే మిథిలా స్టేడియం ను పరిశీలించి కళ్యాణానికి సంబంధించిన ఏర్పాట్లను ఏ విధంగా జరుగుతున్నవి సంబంధిత డి ఈ ని అడిగి తెలుసుకుని వీఐపీలకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్, ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరరావు, సిపిఓ సంజీవరావు, ఏ ఈ వెంకటేశ్వర్లు, డి ఈ రవీందర్, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఆవాసంలో రేషన్ పంపిణీకి హామీ..

- **పెద్దగూడెంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల పనుల ప్రారంభం..**
- **మున్సిపాలిటీలో కమ్యూనిటీ హాళ్ల పునరుద్ధరణకు ప్రత్యేక నిధులు.**
- **శాసనసభ్యులు తూడిమేగారెడ్డి.**

**వనపర్తి,మార్చి 13(ప్రజాక్షేత్రం):**

గ్రామాల సమస్యల పరిష్కారం, పట్టణాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. వనపర్తి మండలం చిట్యాల గ్రామం పడమటి తండాకు అనుసంధానంగా ఉన్న రామగుండం ఆవాస ప్రాంతాన్ని ఎమ్మెల్యే శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ ప్రాంతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో పాటు రేషన్ బియ్యం తీసుకునేందుకు పక్క గ్రామానికి వెళ్లాల్సి వస్తోందని వివరించారు. గత పదేళ్లుగా రోడ్డు నిర్మాణం చేపట్టలేదని వాపోయారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి వచ్చే నెల నుంచి రామగుండం ఆవాస ప్రాంతంలోనే రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో దేవాలయ నిర్మాణానికి సహకరించాలని స్థానికులు కోరగా, వారి భాగస్వామ్యంతో ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీల నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలో వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్‌సీసీ క్యాంప్‌లో భాగంగా చేపట్టిన శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి కొంతసేపు శ్రమదానం చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. క్యాంప్ చివరి రోజున విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఇదిలా ఉండగా వనపర్తి పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉన్న టీచర్స్ కమ్యూనిటీ హాల్, 11వ వార్డు ఎన్టీఆర్ కాలనీలోని తాపీ మేస్త్రి సంఘం భవన పునరుద్ధరణకు ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు మంజూరు చేశారు. టీచర్స్ కమ్యూనిటీ హాల్‌కు రూ.8 లక్షలు, ఎన్టీఆర్ కాలనీలోని భవన పునరుద్ధరణకు రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్,వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య,మున్సిపల్ కౌన్సిలర్స్, సర్పంచ్‌లు శాంతమ్మ వెంకటేష్, పుష్పలత శివకుమార్, నాయకులు రఘుపతిరావు,శేఖర్ రెడ్డి,ఎత్తం రవి,శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎల్‌పీజీ కొరత లేదు..

- **ఎమ్మార్వోన్సర్ ముందస్తు గుర్తింపుపై అవగాహన అవసరం.**
- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

**వనపర్తి, మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

జిల్లాలో గృహావసరాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్‌పీజీ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. అవసరమైన మేరకు సరఫరా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఇరాన్‌పై యుద్ధ పరిస్థితులు, హర్మూజ్ మార్గంలో చమురు నౌకల రాకపోకల్లో అంతరాయం వంటి పరిణామాల నేపథ్యంలో ఎల్‌పీజీ సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సూచించారు. గృహావసరాల కోసం వినియోగించే సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, కమర్షియల్ వినియోగాలకు డొమెస్టిక్ సిలిండర్లు వాడకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం సమీక్షించాలని చెప్పారు. రబీ పంటల కోతలు పూర్తయ్యే వరకు రైతులకు సాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. బోరు బావులపై ఆధారపడిన రైతులకు విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని పేర్కొన్నారు. రైతులు వరి పంటకు మాత్రమే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలని, ముఖ్యంగా పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ఎల్‌పీజీ సిలిండర్ల కొరత లేదన్నారు. సిలిండర్ బుకింగ్‌కు 15 రోజుల బదులు 25 రోజుల వ్యవధి కల్పించినప్పటికీ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. రబీ సీజన్ పంటలు కోతకు వచ్చే వరకు సాగునీటి సమస్య లేదని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కోసం గోదాములు, గన్నీ బ్యాగులు సిద్ధం చేసుకునే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. క్యాన్సర్ ముందస్తు గుర్తింపే రక్షణ మహిళల్లో వచ్చే రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నివారించవచ్చని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సన చారిటబుల్ ట్రస్ట్, ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల్లో రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన పెరగడం అత్యంత కీలకమన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కొత్తకోట, మదనాపూర్, ఆత్మకూరు మండలాల పరిధిలోని ముఖ్యంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, 35 ఏళ్లు పైబడిన మహిళలు ఈ పరీక్షలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చయ్యే పరీక్షలను నిపుణులైన వైద్యులతో ఉచితంగా నిర్వహించడం ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించిన సన చారిటబుల్ ట్రస్ట్ సేవలను అభినందించారు. పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారు భయపడకుండా చికిత్స పొందాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. టీబీ రోగులకు పోషకాహార కిట్లు సన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తకోట లోని టీబీ రోగులకు రెండు నెలలకు సరిపడే న్యూట్రిషన్ కిట్లను ఎమ్మెల్యే, కలెక్టర్ సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచే టెన్త్ పరీక్షలు..

- **ఉదయం 9.00 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి**
- **ఏం ఈ ఓ లక్ష్మి నారాయణ**

**కొత్తగూడ మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

నేటి నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ విద్యా సంవత్సరం కొత్తగూడ,గంగారం మండలాల విధ్యార్థులు టిడబ్ల్యూఆర్ఎస్ (గర్ల్స్) గాంధీనగర్ లో 166, టీఎస్టీడబ్ల్యూ ఏహెచ్ఎస్ (బాయ్స్) కొత్తగూడ పాఠశాలలో 180, మొత్తం 346 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, వారి కోసం విద్యాశాఖ మండలంవ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. పరీక్ష ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని, కేవలం ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో ఉదయం 9.35 గంటల వరకు మాత్రమే విద్యార్థులను హాలులోకి అనుమతిస్తామని అధికారులు కచ్చితమైన ఆదేశాలు ఉంటాయని MEO లక్ష్మి నారాయణ తెలియజేశారు. అయితే, ఆఖరి నిమిషం రద్దీని మరియు ఒత్తిడిని నివారించడానికి విద్యార్థులు కనీసం అరగంట ముందే, అంటే ఉదయం 9.00 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపిన విద్యాశాఖ, మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఉండేందుకు సిట్టింగ్ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్లను రంగంలోకి దించింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని, హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గా లేని పక్షంలో ప్రధానోపాధ్యాయుడితో అటెస్టేషన్ చేయించుకోవాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని కేంద్రాలలో తాగునీరు మరియు ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలను సిద్ధం చేశారు. నిమిషం ఆలస్యం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

## అమ్మపల్లి శ్రీనివాస్ రెడ్డి మృతి తీరని లోటు

- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**
- **మాజీ పార్లమెంటు సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి.**

**వనపర్తి,మార్చి 13 (ప్రజాక్షేత్రం):**

గత పది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృత్యువుతో పోరాడి హఠాన్మరణం చెందిన అమ్మపల్లి శ్రీనివాస్ రెడ్డి మృతి పట్ల మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణం ఆ ప్రాంత ప్రజలకు, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేసిన నాయకుడిగా శ్రీనివాస్ రెడ్డి గుర్తింపు పొందారని అన్నారు. వివిధ సందర్భాల్లో తనకు బాసటగా నిలిచిన వ్యక్తిగా ఆయనను గుర్తు చేసుకున్నారు. నాయకుడిగా మాత్రమే కాకుండా తమ్ముడిలా కీలక సమయాల్లో అండగా ఉన్న వారి మరణం ఎంతో బాధాకరమని తెలిపారు. రైతు పక్షపాతిగా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి మృతి అమ్మపల్లి గ్రామానికి, పెద్దమందడి మండలానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. నిబద్ధత గల నాయకుడిగా ప్రజల సమస్యల పట్ల ఎప్పుడూ స్పందిస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. వారి మరణం ప్రాంత ప్రజలకు, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. శ్రీనివాస్ రెడ్డితో తనకు ఉన్న అనుబంధం మరువలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు దైవం ధైర్యం ఇవ్వాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## దోమల నివారణకు గ్రామపంచాయతీ ప్యాకింగ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 13(ప్రజాక్షేత్రం):**

షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా పోతుగల్ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామం మరియు మూడు తండాల్లో దోమల నివారణకు ప్యాకేజ్ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పామెన నరసింహులు, ఉప సర్పంచ్ నేరెట్ల సావిత్రి, గ్రామ కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో అన్ని కాలనీలో ఈ కార్యక్రమం జరిగింది, వర్షాకాలం దృష్టి యందు ఉంచుకొని, వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త ప్యాకింగ్ నిర్వహించామన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ

**కుషాయిగూడ,మార్చి 13(ప్రజాక్షేత్రం):**

కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ డివిజన్ నాగార్జున నగర్ కాలనీలో ఉన్న సాయి సింధు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల పోచయ్య గౌడ్, కాసుల సతీష్ గౌడ్ ఆర్థిక సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చర్లపల్లి మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, ప్యాడ్‌లు, స్కేల్ ,తదితర పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, గురువులు మరియు పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమ నిర్వాహకులు కాసుల సతీష్ గౌడ్ మాట్లాడుతూ తాను మూడో తరగతి నుంచి ఏడో తరగతి వరకు ఇదే పాఠశాలలో చదువుకున్నానని తెలిపారు. తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు తన వంతుగా ఈ చిన్న సహాయం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె. రఘు గౌడ్, చరణ్ చారి, సాకేత్ గౌడ్, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, బాను, శివ, శ్రీకాంత్, ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, A-20,Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.in, PRGI NO. TGTEL/26/A2094